# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్.టి.ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 2 సంచిక : 24 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల మంగళవారం 29 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :2 ISSUE : 24 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA TUE 29 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## ఏనుగుల సంచారంపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష

- చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలని పవన్ కల్యాణ్ ఆదేశం
- ఆపరేషన్ కోసం ముసలమడుగు నుంచి కుంకీ ఏనుగులను తీసుకురావాలని సూచన
- పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం
- మానవ-ఏనుగు ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం

**పెన్ పవర్ డెస్క్:**చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను, రైతులను భయాందోళనలకు గురిచ ేస్తున్న ఏనుగుల గుంపును వెంటనే అడవిలోకి సురక్షితంగా మళ్లించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను రంగంలోకి దించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. సోమవారం పడిపుట్లబైలు సమీపంలో ఏనుగుల సంచారంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.గత 15 రోజులుగా 11 ఏనుగులతో కూడిన గుంపు, దాని నుంచి విడిపోయిన మరో రెండు ఏనుగులు పడిపుట్లబైలు పంచాయతీ పరిధిలోని పుంగ్లవల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో సంచరిస్తున్నాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏనుగులు వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఒక ఏనుగుల గుంపు రహదారి దాటి మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, మరో రెండు ఏనుగులు చిత్తూరు వైపు కదులుతున్నాయని

- మిగతా 2లో

## మంగళగిరిలో 372 మందికి ఇంటి పట్టాలు పంపిణీ

- కుంచనపల్లిలో 372 మందికి ఉచితంగా ఇంటి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి నారా లోకేశ్
- ఇప్పటికే రెండు విడతల్లో 5,636 మందికి పట్టాలు అందించినట్లు వెల్లడి
- రూ.2 వేల కోట్ల విలువైన భూములకు ఆస్తి హక్కులు కల్పించినట్లు ప్రకటన
- వచ్చే ఏడాది 100 పడకల ఆసుపత్రి అందుబాటులోకి తెస్తామని హామీ
- 2029 నాటికి నియోజకవర్గంలోని అర్హులందరికీ పట్టాలు అందిస్తామని లోకేశ్ వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**మంగళగిరి నియోజకవర్గంలో 80 శాతం పట్టాల సమస్య పరిష్కారమైందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కుంచనపల్లిలో 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా 372 మందికి ఉచితంగా ఇంటి పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన మెజారిటీ కారణంగానే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సొంత నిధులు కూడా ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు."ఇప్పటికే రెండు విడతల్లో 5,636 మందికి పట్టాలు ఇచ్చి రూ.2 వేల కోట్ల విలువైన భూములకు ఆస్తి హక్కులు కల్పించాం. మంగళగిరిలో పునాది వేసిన ఈ కార్యక్రమాన్ని విశాఖ,

- మిగతా 2లో

## ప్రతిభకు ప్రోత్సాహం.. అంధుల క్రికెట్‌కు మంత్రి నారా లోకేశ్ భరోసా

- మంత్రి లోకేశ్‌తో సమావేశమైన భారత అంధుల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజయ్ రెడ్డి
- ఏపీలో అంధుల క్రికెట్‌ను బలోపేతం చేయడంపై కీలక చర్చ
- క్రీడాకారులకు పూర్తి మద్దతు ఇస్తామని లోకేశ్ భరోసా
- అంధ క్రికెటర్ల కోసం ప్రత్యేక మైదానాలు ఏర్పాటు చేస్తామని హామీ
- వారి ప్రతిభ, సంకల్పానికి అండగా నిలుస్తామన్న మంత్రి

- మిగతా 2లో





## బంగాళాఖాతంలో మరో వాయుగుండం.. ఏపీకి వర్ష సూచన

- కోస్తాంధ్ర, రాయలసీమలో తేలికపాటి వర్షాల అంచనా
- గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం
- రానున్న 72 గంటల్లో బంగ్లాదేశ్ వైపు తీరం దాటే సూచన
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక

- మిగతా 2లో




## తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత

- నాలుగేళ్ల నిరంతర విద్య నిబంధన తప్పనిసరి అని పునరుద్ఘాటన
- స్థానికతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- రాష్ట్రపతి ఉత్తర్వులను, తెలంగాణ జీవోను సమర్థించిన న్యాయస్థానం

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణలో స్థానికత (లోకల్ స్టేటస్) అర్హత సాధించడానికి నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాస నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి

- మిగతా 2లో

## జగన్ పాలనలో బీసీలకు ద్రోహం

- జగన్ పాలనలో బీసీలకు తీవ్ర ద్రోహం జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర
- బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటన
- 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించారని వైసీపీ ప్రభుత్వంపై విమర్శ
- బీసీల అభ్యున్నతికి బడ్జెట్‌లో రూ.32,534 కోట్లు కేటాయించామని వెల్లడి
- కూటమి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పునరుద్ధరణకు చిత్తశుద్ధితో ఉందని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**జగన్ ప్రభుత్వ హయాంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తోందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం

- మిగతా 2లో

## 15 వేల ప్రమోషన్లు ఇచ్చాం.. ఇంకా ధర్నాలెందుకు?

### సచివాలయ ఉద్యోగుల డిమాండ్లపై మంత్రి స్వామి

- ఉద్యోగులను వైఎస్ జగన్ రెచ్చగొడుతున్నారని మంత్రి స్వామి ఆరోపణ
- అక్రమ ధర్నాలు, ఒత్తిళ్లు సహించేది లేదని హెచ్చరిక
- నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టీకరణ
- రెండు క్యాజువల్ లీవులకు ఉన్నతాధికారుల అనుమతి అవసరం లేదన్న మంత్రి



**పెన్ పవర్ డెస్క్:**గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఇప్పటికే 15 వేల మందికి పైగా ప్రమోషన్లు ఇచ్చామని, సమస్యలు పరిష్కరిస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని రాష్ట్ర మంత్రి డీఎస్‌బీవీ స్వామి స్పష్టం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అక్రమంగా ధర్నాలు చేస్తే సహించేది లేదని

- మిగతా 2లో



## ఆరో తరగతికి త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలి

**పెన్ పవర్ డెస్క్:** సీబీఎస్ఈ బోర్డు పరిధిలో ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ ఏడాది 7, 8, 9వ తరగతి విద్యార్థులకు కల్పించినట్లుగానే ఈ విధానం నుంచి ఆరో తరగతికి కూడా మినహాయింపు ఇవ్వాలని ఆదేశించింది. 2027 ఏప్రిల్ 1 నుంచి త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని సూచించింది. సీబీఎస్ఈ త్రిభాషా విధానంలోని అంశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలు జారీ చేసింది. అకస్మాత్తుగా సీబీఎస్ఈ భాషా విధానం మార్చడంపై సుప్రీం కోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. ఇప్పటికే ఇతర భాషలు ఎంచుకున్న విద్యార్థులు మధ్యలో మరో భాషకు మారాలంటే ఇబ్బంది పడే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ విషయంపై పిటిషన్ దాఖలు చేసిన పాఠశాలలను

- మిగతా 2లో

## యూపీఐ ఛార్జీలపై స్టేకు సుప్రీంకోర్టు నిరాకరణ.. అక్టోబర్ 15 నుంచి అమలు

- యూపీఐ లావాదేవీలపై 0.4% ఛార్జీల విధింపుపై స్టేకు సుప్రీంకోర్టు నిరాకరణ
- అక్టోబర్ 15 నుంచి కొత్త నిబంధనల అమలుకు మార్గం సుగమం
- రూ.2,000 దాటిన మర్చంట్ చెల్లింపులపై మాత్రమే ఈ ఛార్జీ వర్తింపు
- సాధారణ, వ్యక్తిగత లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవని స్పష్టత
- ఛార్జీల విధింపుపై వివరణ ఇవ్వాలని కేంద్రం, ఆర్‌బీఐకి కోర్టు నోటీసులు

**పెన్ పవర్ డెస్క్:**యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా జరిపే నిర్దిష్ట లావాదేవీలపై 0.4% ఛార్జీలు విధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై మధ్యంతర స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అక్టోబర్ 15 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్న నేపథ్యంలో వాటిని నిలిపివేయాలని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై నేడు విచారణ చేపట్టింది. ఈ నిర్ణయంతో షెడ్యూల్ ప్రకారమే కొత్త ఛార్జీల అమలుకు మార్గం సుగమమైంది.ప్రధాన న్యాయమూర్తి

- మిగతా 2లో



## హైదరాబాద్‌లో మళ్లీ చెడ్డీ గ్యాంగ్ కలకలం..

- హైదరాబాద్ మణికొండలో చెడ్డీ గ్యాంగ్ ప్రత్యక్షం
- అపార్ట్‌మెంట్‌లో చోరీకి పాల్పడి మహిళపై దాడి
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ముఠా సభ్యుల వీడియోలు
- కేసు దర్యాప్తునకు మూడు ప్రత్యేక పోలీస్ బృందాల ఏర్పాటు
- సెక్యూరిటీ గార్డుల పాత్రపై ఆరా తీస్తున్న పోలీసులు

2లో



## కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. నవంబర్ 1 నుంచి కఠిన నిబంధనలు

- ఢిల్లీలో వాయు కాలుష్య నియంత్రణకు ముందస్తు చర్యలు
- నవంబర్ 1 నుంచి రెట్టింపు కానున్న పార్కింగ్ ఛార్జీలు
- ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలు
- నిర్మాణ, కూల్చివేత పనులపై పూర్తిగా నిషేధం
- ఫిబ్రవరి 28 వరకు అమలులో ఉండనున్న నిబంధనలు

- మిగతా 2లో



## 'తాయ్ మామన్' పథకానికి శ్రీకారం.. మేనమామలా మారిన సీఎం విజయ్

- 'తాయ్ మామన్' గోల్డ్ రింగ్ పథకాన్ని ప్రారంభించిన సీఎం విజయ్
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుట్టిన శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరం
- మధురై రాజాజీ ఆసుపత్రిలో చిన్నారులకు స్వయంగా ఉంగరాలు తొడిగిన సీఎం
- కొందరు చిన్నారులకు సంప్రదాయబద్ధంగా నామకరణం కూడా చేసిన విజయ్

- మిగతా 2లో



# కృష్ణా-గుంటూరు టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం



**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**
చిలకలూరిపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు కృష్ణా-గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గ నూతన (డి-నోవో) ఓటరు జాబితా తయారీ ప్రక్రియ సెప్టెంబర్ 28, 2026 నుండి ప్రారంభమైందని చిలకలూరిపేట పురపాలక సంఘం కమీషనర్ పి శ్రీహరి బాబు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవడానికి ఫారం-19 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు గత ఆరు సంవత్సరాల కాలంలో మూడు సంవత్సరాలకు మించి ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసినట్లుగా, సంబంధిత విద్యాసంస్థ ప్రధానోపాధ్యాయుడు లేదా కరస్పాండెంట్ జారీ చేసిన ధృవీకరణ పత్రాన్ని జతచేసి సమర్పించవలసి ఉంటుంది. ఫారం-19 దరఖాస్తుల స్వీకరణకు నవంబర్ 6, 2026 ను చివరి తేదీగా నిర్ణయించారు. కావున అర్హులైన ఉపాధ్యాయులు ఈ నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ ద్వారా కానీ, లేదా చిలకలూరిపేట పురపాలక సంఘ కార్యాలయంలో కానీ తమ దరఖాస్తులను సమర్పించుకోవాలని కమీషనర్ పి శ్రీహరి బాబు కోరారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
ఎన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

# సమానత్వం, మానవ హక్కుల కోసం కలంతో పోరాడిన మహాకవి జాషువ మంత్రి కందుల దుర్గేష్





**విజయవాడ,పెన్ పవర్,సెప్టెంబర్ 28:**
సామాజిక అసమానతలపై తన కలంతో పోరాడి, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి సాహిత్యం ద్వారా స్వరం అందించిన మహోన్నత వ్యక్తి మహాకవి గుర్రం జాషువా అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. విజయవాడ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య కళా వేదికలో రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో గుర్రం జాషువా 131వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దుర్గేష్ జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భావకవిత్వం ఉప్పొంగుతున్న కాలంలోనే సామాజిక స్పృహను జోడించి, అణగారిన వర్గాల వేదనలను తన కవిత్వంలో ప్రతిబింబించిన అరుదైన ప్రజాకవి జాషువా అని పేర్కొన్నారు. గబ్బిలం', 'ఫిరదౌసి' వంటి రచనల ద్వారా మానవ హక్కులు, సమానత్వం, సామాజిక చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించారని అన్నారు. అంటరానితనాన్ని ఎదుర్కొనేందుకు అక్షరాన్ని ఆయుధంగా మలచుకున్న ధీశాలి జాషువా అని కొనియాడారు.
జాషువా ఆశయాలను ముందుకు తీసుకెళ్లి సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కళలు, సాహిత్యం, కళాకారులు, కవులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. నలుగురు సాహితీవేత్తలకు పురస్కారాలు తెలుగు సాహిత్య వికాసానికి విశేష కృషి చేసిన షేక్ కరీముల్లా, డాక్టర్ జాలాది విజయకుమారి, విల్సన్ రావు కొమ్మవరపు, గడ్డం ఈశ్వరమ్మలకు 'కవిసామ్రాట్ గుర్రం జాషువా కవికోకిల సాహితీ పురస్కారాలు' అందజేశారు. ఒక్కొక్కరికి రూ. 50 వేల నగదు ప్రోత్సాహకం, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో మంత్రి దుర్గేష్ సత్కరించారు. ఈ సందర్భంగా జాషువా రచించిన పద్యాన్ని మంత్రి ఆలపించారు. నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో పద్యాలను రచించిన మహాకవి జాషువా అని అన్నారు. రాష్ట్రంలో సాంస్కృతిక రంగానికి ప్రోత్సాహం లభిస్తోందని, త్వరలో కందుకూరి పురస్కారాలు, నంది నాటకోత్సవాలు, నంది అవార్డులను నిర్వహించనున్నట్లు తెలిపారు.
సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ జాషువా కవిత్వం సమాజాన్ని ఆలోచింపజేస్తూ, వివక్షను ప్రశ్నించేలా చేసిందన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, పలువురు ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 200 అర్జీలు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ




**విజయవాడ, పెన్ పవర్, సెప్టెంబర్, 28,**
జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌లో జేసీ ఇలక్కియ.. అధికారులతో కలిసి ప్రజల నుంచి 200 అర్జీలు స్వీకరించారు. రెవెన్యూకు సంబంధించి 67, పోలీసు శాఖకు 29, ఎంఏయూడీకు 22, సహకార శాఖకు 17, విద్యకు ఏడు, డీఆర్‌డీఏకు 7, పంచాయతీరాజ్ శాఖకు 6, వైద్య ఆరోగ్య శాఖకు 6, కాలుష్య నియంత్రణ మండలికి 5 అర్జీలు వచ్చాయి. ఇంటర్మీడియెట్ విద్య, ఉపాధికల్పనకు నాలుగు చొప్పున, విభిన్న ప్రతిభావంతులు, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు మూడు చొప్పున, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ, గృహ నిర్మాణం, మహిళా శిశు సంక్షేమం శాఖలకు రెండు చొప్పున అర్జీలు అందాయి. విద్యుత్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, వ్యవసాయం, బీసీ సంక్షేమం, దేవాదాయ, బ్యాంకింగ్ సేవలు, మెప్మా, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, పౌర సరఫరాలు, ఇరిగేషన్,
సాంకేతికవిద్య, జాతీయ రహదారులు,ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్‌లకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌కు వచ్చే ప్రతి అర్జీ వెనుక ఒక సమస్యతో పాటు ప్రజల ఆశ, నమ్మకం ఉంటుందని పేర్కొన్నారు. అర్జీదారులతో అవసరమైన సందర్భాల్లో నేరుగా మాట్లాడి సమస్య స్వరూపాన్ని తెలుసుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పరిష్కారంలో జాప్యం జరిగితే అందుకు గల కారణాలను పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రభుత్వంపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి అందే అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి అదనపు కమిషనర్ ఐ. కిషోర్




**గుంటూరు, పెన్ పవర్, సెప్టెంబర్, 28,**
నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో అదనపు కమిషనర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్ కు అందే ఫిర్యాదుల్లో ఎక్కువగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించినవే వస్తున్నాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలని తెలియచేశారు. నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.
పిజిఆర్ఎస్ ద్వారా 41 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 7, ఇంజినీరింగ్ విభాగం 17, రెవెన్యూ విభాగం 10, ప్రజారోగ్య విభాగం 4, అకౌంట్స్ విభాగం 1, ఉపా సెల్ విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు అందాయన్నారు.
కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సాంబశివరావు, సిఎంఒహెచ్ డాక్టర్ శాంతికళ, యస్.ఈ జి. వెంకటేశ్వర రావు, డి.సి.పి సూరజ్ కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, విభాగాధిపతులు, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొన్నారు.

# గుంటూరు ఛానల్ భూసేకరణ పరిహారం పూర్తిగా చెల్లింపు మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్



**గుంటూరు:పెన్ పవర్, సెప్టెంబర్, 28,**
గుంటూరు ఛానల్ ఎక్స్‌టెన్షన్ భూసేకరణకు సంబంధించి భూములు ఇచ్చిన రైతులకు చెల్లించాల్సిన మొత్తం రూ.70.17 కోట్ల పరిహారం పూర్తిగా విడుదలైందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ ఓ ప్రకటన ద్వారా సోమవారం తెలిపారు. గారపాడు, కొండేపాడు, ఎనమదల, ప్రత్తిపాడు, మల్లాయపాలెం, రావిపాడు, జీజీ పాలెం గ్రామాలకు చెందిన 322 మంది రైతులకు పరిహారం అందేలా చెల్లింపుల ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. ఈ సందర్భంగా డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ:
గుంటూరు ఛానల్ భూసేకరణ పరిహారానికి సంబంధించి మొత్తం రూ.70,17,46,929 విలువైన 19 జఖీమీా బిల్లులు ఐదు విడతల్లో క్లియర్ అయ్యాయని తెలిపారు. మార్చి 5, మే 30, జూలై 27, ఆగస్టు 28, సెప్టెంబర్ 28 తేదీల్లో బిల్లులు క్లియర్ అయినట్లు పేర్కొన్నారు.
భూములు ఇచ్చిన 322 మంది రైతులకు రావాల్సిన పరిహారం మొత్తం అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ చెల్లింపుల ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. రైతుల సహకారంతో గుంటూరు ఛానల్ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని, భూములు ఇచ్చిన ప్రతి రైతుకు రావాల్సిన పరిహారం అందేలా చర్యలు తీసుకున్నామని డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి అలాగే సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేట మున్సిపల్ ఎన్నికలు: 96 పోలింగ్ స్టేషన్ల తుది జాబితా విడుదల



**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**
చిలకలూరిపేట పురపాలక సంఘం 2026 మున్సిపల్ సాధారణ ఎన్నికల కోసం సన్నాహాలు ముమ్మరం చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలోని 48 ఎన్నికల వార్డులకు సంబంధించి ఏర్పాటు చేయనున్న 96 పోలింగ్ స్టేషన్ల తుది జాబితా కు పల్నాడు జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ఆమోదం తెలిపారు. ఈ ఆమోదిత పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను ప్రజలందరి పరిశీలన నిమిత్తం చిలకలూరిపేట పురపాలక సంఘం కార్యాలయం, మండల తహశీల్దార్ కార్యాలయం, మరియు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నోటీస్ బోర్డులలో అందుబాటులో ఉంచినట్లు పురపాలక సంఘం కమిషనర్ సెప్టెంబర్ 28, 2026 నాటి ప్రెస్ నోట్ ద్వారా అధికారికంగా ప్రకటించారు.

# పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధికి శ్రీకారం ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు





**గుంటూరు, పెన్ పవర్, సెప్టెంబర్, 28,**
పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కాకుమాను మండల పరిధిలోని పలు గ్రామాల్లో రూ.1.37 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు డా. బూర్ల రామాంజనేయులు సోమవారం శంకుస్థాపన చేశారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలకు పరిష్కారం చూపుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.
ప్రజలకు చేరువగా పాలన అందించడంతో పాటు గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకురాలు ఆచంట సునీత, జనసేన పార్టీ నాయకుడు కొర్రపాటి నాగేశ్వరరావు, రాష్ట్ర రైతు మీడియా సమన్వయకర్త గింజుపల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి రాంగోపాల్, కొల్లా వీరయ్య చౌదరి, నక్కల ఆగస్టీన్, నల్లమోతు పూర్ణ, వివిధ గ్రామాల పార్టీ

# వచ్చిన అర్జీలపరిష్కారం నాణ్యత తో ఉండాలి జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ

**గుంటూరు, పెన్ పవర్,సెప్టెంబర్, 28,**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజలు అందిస్తున్నఅర్జీలపరిష్కారం లో నిబంధనలకు లోబడుతూనే మానవత్వంతో పరిశీలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల సత్వర పరిష్కారం కోసమై వస్తుంటారని, అటువంటి వారి అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలన్నారు.
అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు,





పరిష్కారం సాధ్యంకాని అంశాలపై స్పష్టమైన కారణాలను అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ ఎన్ ఎస్ కె ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, డ్వామా పిడి శంకర్, జెడ్పి సి ఈ ఓ జ్యోతిబసు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సత్యనారాయణ, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విధుల్లోనే సీఐ అలీ మృతి విజయవాడలో విషాదం



**విజయవాడ: పెన్ పవర్, సెప్టెంబర్, 28,**
నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. నున్న సీఐ అలీ విధులు నిర్వహిస్తూ అకస్మాత్తుగా అస్వస్థతకు గురై మృతి చెందినట్లు సమాచారం.
గాంధీనగర్‌లోని ధర్నా చౌక్ వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో సీఐ అలీ ఒక్కసారిగా కుప్పకూలినట్లు తెలుస్తోంది. గుండెపోటు వచ్చినట్లు సమాచారం.
వెంటనే అప్రమత్తమైన తోటి పోలీసు సిబ్బంది ఆయనను ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే మృతి చెందినట్లు సమాచారం.
సీఐ అలీ మృతితో విజయవాడ పోలీసు శాఖలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతిపట్ల సహచర పోలీసు అధికారులు, సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
విధుల్లో ఉండగానే పోలీసు అధికారి మృతి చెందడంతో పోలీసు వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మాతాశిశు మరణాల నివారణే లక్ష్యం: కలెక్టర్ సాయికాంత్ వర్మ

**గుంటూరు, పెన్ పవర్,సెప్టెంబర్ 28:**
జిల్లాలో ఆసుపత్రి ప్రసవాల సంఖ్య పెంచాలని, సిజేరియన్ ప్రసవాలను తగ్గించాలని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మాతాశిశు మరణాల నివారణే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ పనిచేయాలని సూచించారు.
జిల్లా ప్రగతిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల పనితీరును కలెక్టర్ సమీక్షించారు. ప్రతి గ్రామంలో అసంక్రమిత వ్యాధుల సర్వే పూర్తి చేయాలని, పాఠశాలల్లో త్రీ స్టార్ రేటింగ్ పెంచాలని ఆదేశించారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు డీడీయూ-జీకేవైలో కనీసం 20 వేల



మందిని నమోదు చేయాలని సూచించారు. ఈ-పంట నమోదు, పోషణ ట్రాకర్, తాగునీరు, పారిశుధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.
జలధార-జలహారతి రెండో దశలో మంజూరైన 287 పనుల్లో మిగిలిన పనులను రెండు రోజుల్లో ప్రారంభించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ అర్జీలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.
ఎస్ఐఆర్‌లో పెండింగ్‌లో ఉన్న 19 నోటీసుల విచారణను మంగళవారం నాటికి పూర్తి చేయాలని, ఓటరు జాబితాలో ఫొటోల పరిశీలనను సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని సూచించారు. పూర్వ కృష్ణ--గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సీ ఓటరు నమోదుకు నోటీస్ జారీ చేసినట్లు డీఆర్వో ఎన్.ఎస్.కె. ఖాజావలి తెలిపారు. కనీసం మూడు

## శారదాకాలనీ వాసులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలి
## కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా






**గుంటూరు: పెన్ పవర్, సెప్టెంబర్, 28,**

గుంటూరు నగరంలోని శారదాకాలనీలో ఐదు దశాబ్దాలుగా నివాసం ఉంటున్న సుమారు 1,200 కుటుంబాలకు ఇళ్ల రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించి పట్టాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. 1977 తుఫాన్ బాధిత నిర్వాసితుల కోసం 1979లో శారదాకాలనీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలక్రమంలో వారసత్వ బదలాయింపుల కారణంగా ప్రస్తుతం అక్కడ నివసిస్తున్న అనేక కుటుంబాలకు ఇళ్లపై చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ హక్కులు లేకుండా పోయాయని పేర్కొన్నారు.గతంలో అధికారులు నిర్వహించిన విచారణలో 1,200 ఇళ్లలో 1,012 మందికి సొంత బి-ఫారాలు లేవని తేలిందన్నారు. రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తే బ్యాంకు రుణాలు పొందడంతో పాటు పాత ఇళ్ల స్థానంలో కొత్త ఇళ్లు నిర్మించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.

2014లో శారదాకాలనీకి వచ్చిన సందర్భంగా ప్రతి ఇంటికీ రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికీ ఆ హామీ అమలు కాలేదని నాయకులు పేర్కొన్నారు. తక్షణమే సమస్యను పరిష్కరించి కాలనీవాసులకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సీపీఐ నాయకులు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవను కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యను పరిశీలించి కాలనీవాసులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, శారదాకాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆనందపేట ముస్లిం శ్మశాన వాటికను పరిశీలించిన గుంటూరు ఎమ్మెల్యే నసీర్





**గుంటూరు, పెన్ పవర్, సెప్టెంబర్, 28,**

ముస్లిం శ్మశాన వాటికలను రూ.2.50 కోట్లతో అభివృద్ధి చేయనున్నామని, త్వరలో శంకుస్థాపన పనులు చేపడతామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ తెలిపారు. సోమవారం స్థానిక ఆనందపేటలోని ముస్లిం శ్మశాన వాటికను పరిశీలించారు. శ్మశాన వాటికకు వెళ్లే దారిలో జంగిల్ క్లియరెన్స్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. శ్మశాన వాటిక అభివృద్ధిలో భాగంగా శానిటేషన్, డ్రెయిన్లు, రోడ్లు నిర్మించనున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో శానిటేషన్ పనులు సక్రమంగా లేకపోవడంతో సంబంధిత అధికారులపై ఎమ్మెల్యేల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతివారం శానిటేషన్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఇల్లు లేని వారు మరణించిన ఎడల వారి అంత్యక్రియలగాను శ్మశాన వాటికలో సత్రం నిర్మించబోతున్నామని తెలిపారు. మృతదేహాన్ని ఎక్కడ ఉంచాలో తెలియక ఇబ్బందులు పడే వారికి ఈ సత్రం ఉపయోగపడుతుందని చెప్పారు. కేవలం శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు.. అనంతరం స్థానిక 10, 11 12 వార్డుల్లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజలతో మాట్లాడి స్వయంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ పై సమగ్రమైన ప్రణాళిక ఉండాలని అధికారులకు సూచించారు రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామని, అన్ని ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళతామని ప్రజలకు భరోసా కల్పించారు.

## ఆర్టీసీ బస్సు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**

పట్టణ పరిధిలోని పురుషోత్తపట్నం అడ్డరోడ్డు వద్ద సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు కింద పడి ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు.పోలీసులుతెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతి నుంచి రాజమండ్రి వెళ్తున్న ఆర్టీసీ బస్సు పురుషోత్తపట్నం అడ్డరోడ్డు వద్ద బార్‌గేట్స్ సమీపంలో నెమ్మదించిన సమయంలో ఓ వ్యక్తి బస్సు నుంచి దిగే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అదే సమయంలో బస్సు కదలడంతో బార్‌గేట్ వద్ద ఉన్న వ్యక్తి అదుపుతప్పి బస్సు వెనుక టైరు కింద పడినట్లు బస్సు డ్రైవర్ తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.



మృతుడి వివరాలు ఇప్పటివరకు తెలియరాలేదు. మృతుడి కుడి భుజంపై శిలువ గుర్తు ఉండగా, మెడలో నల్లని పూసల దండ ఉంది....

## ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యం ఎమ్మెల్యే నసీర్





**గుంటూరు, పెన్ పవర్, సెప్టెంబర్, 28,**

రాష్ట్రంలో యువత భవితకు భరోసా కల్పించాలనే మహా సంకల్పంతో కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ తెలిపారు.యువత భవితకు భరోసా కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. కేవలం అకడమిక్ విద్య మాత్రమే కాకుండా ప్రతి విద్యార్థిలోను కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్ చేసేలా శిక్షణ తరగతులు అందిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ఎంతో పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించామని, 16 వేలకుపైగా ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలికినట్లు చెప్పారు. తద్వారా లక్షల ఉద్యోగాలు రానున్నాయని, విద్యార్థులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో తాము అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కళాశాలలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఈ సందర్భంగా భరోసా కల్పించారు.

## ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా పోలీసుల ప్రత్యేక చొరవ
## గణపవరం జాతీయ రహదారిపై రేడియం బారికేడ్ల ఏర్పాటు

**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**



నాదెండ్ల: ప్రజల ప్రాణరక్షణే ధ్యేయంగా, రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రూరల్ సీఐ సుబ్బ నాయుడు, నాదెండ్ల ఎస్సై వెంకటేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నాదెండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గణపవరం గ్రామం వద్ద గల జాతీయ రహదారిపై వాహనాల మితిమీరిన వేగాన్ని నియంత్రించేందుకు వారు పటిష్టమైన రక్షణ ఏర్పాట్లు చేపట్టారు. రాత్రి సమయాల్లో ప్రయాణించే వారికి ప్రమాదాల పట్ల ముందస్తు హెచ్చరికగా.. దూరంగా ఉన్నప్పుడే స్పష్టంగా కనిపించేలా రేడియం రిఫ్లెక్టర్ స్టిక్కర్లు అతికించిన డ్రమ్ములను రహదారిపై బారికేడ్లుగా ఏర్పాటు చేయించారు. క్షేత్రస్థాయిలో సమస్యను గుర్తించి, ప్రయాణికుల క్షేమం కోసం సకాలంలో స్పందించి బాధ్యతాయుతంగా వ్యవహరించిన ఈ ఇద్దరు పోలీసు అధికారుల అంకితభావాన్ని స్థానికులతో పాటు వాహనదారులు విశేషంగా ప్రశంసిస్తున్నారు.

## ఆధునిక చేపల పెంపకంతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
## జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 28:**



బయోఫ్లాక్, ఆర్.ఏ.ఎస్. వంటి ఆధునిక సాంకేతిక విధానాల ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహించి జిల్లాలోని నిరుద్యోగ యువతకు, మత్స్యకారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీడియా సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధ్యక్షతన ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో నిర్ణయించిన మేరకు గత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన రూ.50 లక్షల నిధులతో రెండు బయోఫ్లాక్ యూనిట్లు, రెండు ఇన్సులేటెడ్ వాహనాలు, ఒక లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్, నాలుగు మినీ కియోస్క్‌ల ఏర్పాటుకు లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద జిల్లాకు నిర్దేశించిన ఆర్థిక లక్ష్యాలను నిర్ణీత గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పథకం ప్రయోజనాలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. మత్స్య రంగ అభివృద్ధికి అవసరమైన కోల్డ్ స్టోరేజీలు, ఐస్ ప్లాంట్లు, ఆక్సిజన్ సిలిండర్లు, సిన్టెక్స్ బాక్సులు, చేపల రిటైల్ మార్కెట్ల నిర్మాణం, చేపల రవాణా కోసం ప్రత్యేక మూడు చక్రాల వాహనాలు, జలాశయాల్లో చేప పిల్లల నిల్వ, ఫిష్ కియోస్క్‌ల ఏర్పాటు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు.

సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి పి. ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, ఎన్.ఎస్.పి ఈఈ ఈ. శ్రీనివాసరావు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాబ్ ఆపరేషన్ డ్రిల్ నిర్వహించిన పల్నాడు జిల్లా ఏఆర్ విభాగం సిబ్బంది

**నరసరావుపేట,పెన్ పవర్ సెప్టెంబర్ 28:**





పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహళ్లి ఆదేశాల మేరకు సోమవారం నరసరావుపేటలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏఆర్ విభాగం సిబ్బందికి మాబ్ ఆపరేషన్ డ్రిల్ నిర్వహించారు. ప్రజా ఆందోళనలు, గుంపుల నియంత్రణ, అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలు పెద్ద సంఖ్యలో గుమికూడే పరిస్థితులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగే సందర్భాలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసు బలగాలు సమన్వయంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించే విధంగా సిబ్బందికి ప్రాక్టికల్ శిక్షణ అందించినట్లు తెలిపారు. డ్రిల్‌లో భాగంగా గుంపుల కదలికలను నియంత్రించడం, పరిస్థితిని అంచనా వేయడం, అవసరమైన ప్రాంతాల్లో పోలీసు బలగాలను సమర్థవంతంగా మోహరించడం, బలగాల మధ్య సమన్వయం, సమాచార మార్పిడి విధానాలు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాంతియుతంగా పరిస్థితులను అదుపులోకి తీసుకురావడం వంటి అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు.

అలాగే అత్యవసర పరిస్థితుల్లో అధికారులు ఇచ్చే ఆదేశాలను తక్షణమే అమలు చేయడం, బృందాలుగా సమన్వయంతో పనిచేయడం, విధుల నిర్వహణలో అప్రమత్తత పాటించడం, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. మాబ్ ఆపరేషన్‌లో ఎదురయ్యే వివిధ పరిస్థితులను అనుకరిస్తూ సిబ్బందితో ప్రాక్టికల్ డ్రిల్ నిర్వహించారు. గుంపుల నియంత్రణ సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, బలగాల కదలికలు, పరస్పర సమన్వయం, పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాత్మకంగా వ్యవహరించే విధానాలను అధికారులు వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఏఆర్ విభాగం సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని, ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కొనేలా వారిని ఎప్పటికప్పుడు సన్నద్ధంగా ఉంచేందుకు ఇలాంటి డ్రిల్స్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. డ్రిల్ అనంతరం సిబ్బంది పనితీరును సమీక్షించిన అధికారులు విధి నిర్వహణలో మరింత అప్రమత్తత, క్రమశిక్షణ, సమన్వయం పాటించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా వివిధ అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా క్రమం తప్పకుండా శిక్షణ కార్యక్రమాలు, మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొని మాబ్ ఆపరేషన్ డ్రిల్‌ను విజయవంతంగా నిర్వహించారు.

## హెల్త్ కార్డుల ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు ఏపీ ఎన్‌జీజీవో అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్

**విజయవాడ, పెన్ పవర్, సెప్టెంబర్, 28,**



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు హెల్త్ కార్డుల ద్వారా మెరుగైన నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్‌ఎస్) కింద ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో గత కొంతకాలంగా ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ నిరంతరం కృషిచేసిందన్నారు. ఈ కృషి ఫలితంగా ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంపానెల్డ్ ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, ప్యాకేజీ రేట్లకు సంబంధించిన సమస్యలు, కొన్ని సందర్భాల్లో ఆసుపత్రులు నగదు రహిత వైద్య సేవలు అందించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సెప్టెంబర్ 5న సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఉద్యోగ సంఘాల సమావేశంలో హెల్త్ కార్డుల అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో ప్రస్తావించి, ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉద్యోగులు, పెన్షనర్ల నుంచి సమకూరుతున్న కంట్రిబ్యూషన్‌తో పాటు ప్రభుత్వం అందిస్తున్న మ్యాచింగ్ గ్రాంట్ ద్వారా నెలకు సుమారు రూ. 34 కోట్ల నిధులు హెల్త్ స్కీమ్‌కు సమకూరుతున్నాయని వారు తెలిపారు. ఈ నిధులను ప్రతి నెలా సకాలంలో నేరుగా డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్--ఈహెచ్‌ఎస్ ఖాతాకు జమచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షణీయమని పేర్కొన్నారు. ప్రతి నెలా నిధులు సకాలంలో ట్రస్ట్ ఖాతాకు చేరడం ద్వారా ఆసుపత్రుల బిల్లుల చెల్లింపుల్లో జాప్యం తగ్గి, ఎంపానెల్డ్ ఆసుపత్రుల్లో ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు మరింత సజావుగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. హెల్త్ కార్డుల ద్వారా వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఉద్యోగులు, పెన్షనర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ప్యాకేజీ రేట్ల పునర్విమర్శ, ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌పై సమీక్ష, అవసరమైతే బీమా విధానాన్ని పరిశీలించడం వంటి అంశాలను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని ఏపీ ఎన్జీజీవోస్ నేతలు కోరారు. ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తమ సంఘం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని ఎ.విద్యాసాగర్, డీవీ రమణలు తెలిపారు.

## డ్రగ్స్‌పై సామాజిక చైతన్యమే లక్ష్యం ఐజీ ఆకే రవికృష్ణ

**గుంటూరు: పెన్ పవర్, సెప్టెంబర్, 28,**






మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం పోలీసుల బాధ్యత కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌పై అవగాహన పెంచుకుని డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ పిలుపునిచ్చారు.మలినేనిలక్ష్మయ్యమహిళా ఇంజనీరింగ్ కళాశాలలోరెడ్‌క్రాస్‌ఆధ్వర్యంలోనిర్వహించిన“మత్తుప దార్థాలు--అనర్థాలు” అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. యువత చెడు స్నేహాలకు, సోషల్ మీడియాలో అపరిచితుల పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే 1972కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని కళాశాలల్లో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర వైస్ చైర్మన్ రామచంద్రరాజు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసైన వారికి ప్రత్యేక వైద్య బృందాలతో కౌన్సిలింగ్ అందిస్తామని చెప్పారు.అనంతరం ఐజీ ఆకే రవికృష్ణ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి వడ్లమాని, మలినేని విద్యాసంస్థల చైర్మన్ పెరుమాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## నాగభైరువారిపాలెం పొలాల్లో కోడిపందాలపై పోలీసుల దాడి: 11 మంది అరెస్ట్

**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**



చిలకలూరిపేట మండలం నాగభైరువారిపాలెం గ్రామ శివారులోని పొలాల్లో చట్టవిరుద్ధంగా డబ్బులు పందెంగా కాసి కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించి 11 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 24,300 నగదు, ఒక కోడిపుంజు, రెండు ద్విచక్ర వాహనాలు, 9 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. చిలకలూరిపేట మండల పరిధిలో ఎవరైనా కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు.

# విశ్వాసమే ఊపిరిగా.. సేవలో సవ్యసాచిగా!
## చిలకలూరిపేట రాజకీయాల్లో 'కంచర్ల' విధేయత కథ

**-మున్సిపల్ పీఠం దిశగా అడుగులు**

**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**

చిలకలూరిపేట: ప్రస్తుత రాజకీయాల్లో స్వార్థం చూసుకునే వారే ఎక్కువ. అధికారం చేతులు మారగానే రంగులు మార్చే నాయకులకు కొదవలేదు. కానీ, కష్టకాలంలోనూ నమ్ముకున్న సిద్ధాంతం కోసం, నడిపిస్తున్న నాయకుడి కోసం ప్రాణాలిచ్చే అనుచరులు చాలా అరుదుగా ఉంటారు. అలాంటి కోవకు చెందిన వ్యక్తే చిలకలూరిపేట టీడీపీ నేత కంచర్ల శ్రీనివాసరావు. మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు అత్యంత నమ్మినబంటుగా, నీడలా నిలిచిన కంచర్ల రాజకీయ ప్రయాణం.. ఇప్పుడు మున్సిపల్ చైర్మన్ రేసు వరకు చేరింది.

**సేవా కార్యక్రమాలకు సైన్యాధ్యక్షుడు**

టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, ప్రత్తిపాటి ఫౌండేషన్ కన్వీనర్‌గా ఆయన తన బాధ్యతలను కేవలం పదవులకే పరిమితం చేయలేదు. ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినం వస్తుందంటే చిలకలూరిపేటలో అదొక పండుగ వాతావరణం. లక్ష మందికి ఉచిత కంటి, మోకాళ్ల ఆపరేషన్లు, కళ్లద్దాల పంపిణీ, భారీ అన్నదాన కార్యక్రమాలు.. ఇలా ఏ మెగా సేవా క్యాంపు



నిర్వహించినా దాని వెనుక కంచర్ల అహర్నిశలు పడే శ్రమ దాగి ఉంటుంది. ఏటా ఒకటి, రెండు సార్లు ఈ మెగా క్యాంపులను అత్యంత విజయవంతంగా నడిపించిన ఘనత ఆయనదే.

**బెదిరింపులకు భయపడలేదు.. ఉద్యోగాన్నే వదిలేశారు**

కంచర్ల వ్యక్తిత్వం ప్రలోభాలకు లొంగనిది, బెదిరింపులకు భయపడనిది. ఆయన వృత్తిరీత్యా ఆర్టీసీ డ్రైవర్. గత ప్రభుత్వ హయాంలో ఆయన్ను రాజకీయంగా, వృత్తిపరంగా ఎన్నో ఇబ్బందులు పెట్టారు. అయినా ఆయన తలొగ్గకపోవడంతో ఏకంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సైతం బనాయించారు. ఉద్యోగం ద్వారా వేధించాలని చూసినప్పుడు.. "నా ప్రాణం ఉన్నంతవరకు టీడీపీలోనే ఉంటాను.. ఏకంగా తన ఆర్టీసీ ఉద్యోగానికే వీఆర్ఎస్ ఇచ్చేశారు.

**బీసీ కోటా ఖరారైతే.. పీఠం ఆయనదేనా?**

పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలబడి, అక్రమ కేసులు ఎదుర్కొని, వృత్తిని సైతం త్యాగం చేసిన నాయకులను పార్టీ అధిష్టానం ఎప్పుడూ విస్మరించదు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పదవి గనుక బీసీ కోటాకు కేటాయిస్తే, కంచర్ల శ్రీనివాసరావుకు మించిన బలమైన అభ్యర్థి లేరని నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులు బలంగా నమ్ముతున్నారు.

**నేతల అండదండలు**

చిలకలూరిపేట రాజకీయాల్లో కంచర్ల ఇప్పుడు కేంద్ర బిందువుగా మారారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సంపూర్ణ ఆశీస్సులు ఆయనకు మెండుగా ఉన్నాయి. దీనికి తోడు స్థానికంగా బలమైన ధనలక్ష్మి గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత వీరనారాయణ, ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణల పూర్తిస్థాయి మద్దతు కూడా కంచర్లకు ఉండటం ఆయన బలాన్ని మరింత పెంచుతోంది. అటు నిస్వార్థ సేవ, ఇటు చెదరని విశ్వాసం, అగ్ర నేతల అండదండలతో మున్సిపల్ పీఠం కంచర్లను వరించడం లాంఛనమేనని రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. అధిష్టానం నిర్ణయం ఎలా ఉండబోతోందన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది.

# తాడేపల్లిలో సజ్జల రామకృష్ణారెడ్డితో మావిగన్ ఫౌండర్ & ఎడిటర్ కరిసే.మధు భేటీ

**విజయవాడ : పెన్ పవర్, సెప్టెంబర్, 28,**

కొత్త ఆలోచనతో.. కొత్త లక్ష్యంతో.. ప్రజా సమస్యలకు పెద్దపీట వేస్తూ త్వరలో పాఠకుల ముందుకు రానున్న మావిగన్ డైలీ న్యూస్ ప్రారంభానికి సన్నాహాలు వేగం పుంజుకున్నాయి.

ఈ క్రమంలో మావిగన్ డైలీ న్యూస్ ఫౌండర్ ఉ ఎడిటర్ కరిసే.మధు సోమవారం తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభించనున్న మావిగన్ డైలీ న్యూస్ పత్రిక లక్ష్యాలు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా బాధ్యత, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వార్తా సేకరణ వ్యవస్థ తదితర అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం.

ప్రజల సమస్యే వార్తగా.. ప్రజల గొంతుకే ప్రాధాన్యంగా.. మావిగన్ డైలీ న్యూస్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన పలు సూచనలు, సలహాలను సజ్జల రామకృష్ణారెడ్డి నుంచి కరిసే.మధు తీసుకున్నట్లు తెలిపారు.

ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రతినిధుల నియామకానికి కసరత్తు కొనసాగుతుండగా, త్వరలోనే మావిగన్ డైలీ న్యూస్



అధికారికంగా ప్రారంభం కానుంది.

గ్రామం నుంచి వినిపించే సమస్యను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లడం.. ప్రజలకు సంబంధించిన అంశాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడం.. వాస్తవాలకు ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యంగా పత్రికను తీర్చిదిద్దుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఒక వార్త... ఒక సమస్య... ఒక ప్రజా గొంతుక" అనే ఆలోచనతో ముందుకు సాగుతున్న మావిగన్ డైలీ న్యూస్ ప్రారంభంపై మీడియా వర్గాల్లోనూ ఆసక్తి నెలకొంది.

# దక్షిణ కైలాసంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తి మహాక్షేత్రం సమగ్ర చరిత్ర - వివిధ రాజవంశాల పాలనా వైభవం మరియు దానధర్మాలు

**శ్రీకాళహస్తి, తిరుపతి రాయికల్ పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో స్వర్ణముఖి నది తూర్పు ఒడ్డున వెలసిన శ్రీకాళహస్తి మహాక్షేత్రం భారతదేశంలోని అత్యంత ప్రాచీనమైన, విశిష్టమైన శైవ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. పంచభూత స్థలాలలో ఇది వాయులింగ క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇక్కడ పరమేశ్వరుడు శ్రీకాళహస్తీశ్వరుడిగా, అమ్మవారు జ్ఞానప్రసూనాంబికా దేవిగా భక్తులకు కొలువుదీరి దర్శనమిస్తున్నారు. ఈ దివ్యక్షేత్రం పుట్టుపూర్వోత్తరాలు, శాతవాహనులు, పల్లవులు, చోళులు, కాకతీయులు, రెడ్డి రాజులు, వడ్డెర రాజులు, గజపతి రాజులు మరియు విజయనగర రాజుల కాలంలో జరిగిన అభివృద్ధి మరియు వారిచ్చిన దానధర్మాల గురించి లోతుగా పరిశీలిస్తే విస్మయకరమైన విషయాలు

ఎ ె ల ్ల డ ్ వ ు త ా ం ు ు .

స్వయంభూ ఆవిర్భావం మరియు పురాణ నేపథ్యం:

ఈ క్షేత్రం మానవ నిర్మితం కాకుండా స్వయంభూవుగా వెలసిందని ప్రతీతి. 'శ్రీ' అనగా సాలీడు, 'కాళము' అనగా సర్పము, 'హస్తి' అనగా ఏనుగు. ఈ మూగ జీవులు భక్తితో పరమేశ్వరుని పూజించి ముక్తిని పొందిన కారణంగా ఈ దివ్యక్షేత్రానికి శ్రీకాళహస్తి అనే పేరు వచ్చింది. సాలీడు గూడు కట్టి, పాము మణితో పూజించగా, ఏనుగు తొండంతో నీరు తెచ్చి అభిషేకించి స్వామిని సేవించాయి. అలాగే పరమ భక్తుడైన కన్నప్ప తన కళ్ళను సైతం స్వామికి అర్పించి పరమపదం పొందిన పవిత్ర భూమి ఇది.

వివిధ రాజవంశాల పాలన – ఆలయానికి వారు చేసిన సేవలు మరియు దానధర్మాలు:

శాతవాహనుల కాలం (ప్రాథమిక గుర్తింపు):

చరిత్ర పూర్వ యుగం నుండి శాతవాహనుల కాలంలో ఈ ప్రాంతం ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందింది. శాతవాహన రాజులు వైదిక మతంతో పాటు శైవారాధనను ప్రోత్సహించారు. ఈ ప్రాంతంలో వర్తకులు, స్థానిక ప్రజల ద్వారా శైవారాధన కొనసాగడానికి వారు అనేక సదుపాయాలు కల్పించారు.

పల్లవ రాజుల కాలం (ఆదిమ నిర్మాణం):

శ్రీకాళహస్తి ఆలయ శిలాశాసనాల ప్రకారం, దీని మొదటి గర్భాలయం మరియు ప్రాచీన కట్టడాలను పల్లవ రాజులు నిర్మించారు. సా.శ. 6వ శతాబ్దానికి చెందిన పల్లవుల కాలంలో ఇక్కడ చిన్న రాతి శివాలయం రూపుదిద్దుకుంది. ఆలయ గర్భగుడి పడమటి భాగం ఎలాంటి అలంకరణలు లేకుండా పల్లవుల నాటి వాస్తుశైలిని స్పష్టంగా చూపుతుంది. తమిళ సంగం కాలానికి చెందిన కవి నక్కీరన్ తన గ్రంథాలలో ఈ క్షేత్రం గురించి ప్రస్తావించారు.




చోళ రాజుల విస్తరణ మరియు కానుకలు:

పల్లవులు నిర్మించిన ప్రాచీన ఆలయానికి చోళ రాజులు మహోన్నతమైన రూపం తెచ్చారు. మొదటి రాజేంద్ర చోళుడు, కులోత్తుంగ చోళుడు వంటి చక్రవర్తులు ఆలయ ప్రధాన కట్టడాలను, ప్రాకారాలను, మండపాలను విస్తరించారు. ఒకటవ కులోత్తుంగ చోళుడు ప్రవేశ ద్వారం వద్ద గల దక్షిణ గాలి గోపురాన్ని నిర్మించాడు. చోళ రాజులు ఆలయ నిత్య పూజల కోసం, దీపాల కోసం వేల ఎకరాల భూములు, బంగారు, వెండి కానుకలను విరాళంగా సమర్పించారు.

కాకతీయ సామ్రాజ్యం మరియు స్థానిక సామంత రాజులు:

కాకతీయుల కాలంలో ఆంధ్ర ప్రాంతం అంతటా శైవమతం విలసిల్లింది. కాకతీయ చక్రవర్తులు నేరుగా మరియు వారి సామంతుల ద్వారా శ్రీకాళహస్తి ఆలయానికి భారీగా నిధులు, భూములు సమర్పించారు. ఆలయ రక్షణకు, భక్తుల సౌకర్యార్థం సత్రాల ఏర్పాటుకు కాకతీయ సామంతులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రెడ్డి రాజుల కాలం (ఆధ్యాత్మిక పరిరక్షణ):

కొండవీడు మరియు రాజమహేంద్రవరం కేంద్రంగా పాలించిన రెడ్డి రాజులు (ప్రోలయ వేమారెడ్డి తదితరులు) ఆంధ్రదేశంలోని అనేక జీర్ణమైన దేవాలయాలను పునరుద్ధరించారు. అదే కోవలో శ్రీకాళహస్తి ఆలయానికి కూడా రెడ్డి రాజులు ఎంతో ప్రాధాన్యతనిచ్చి, పూజాధికాలు సజావుగా సాగేందుకు దానధర్మాలు చేశారు. సాహిత్య పోషణ చేస్తూ ఇక్కడి శైవ సంస్కృతిని కాపాడారు.

గజపతి రాజుల రాక మరియు ప్రభావం:

ఒడిశాను ఏలిన గజపతి రాజులు దక్షిణ భారతదేశంపైకి దండయాత్రలు చేసిన సమయంలో ఈ ప్రాంతాన్ని కూడా తాకారు. అయితే ఇక్కడి దైవ మహిమను గుర్తించిన గజపతి రాజులు ఆలయాన్ని ధ్వంసం చేయకుండా, యథావిధిగా పూజలు కొనసాగేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించారు.

వడ్డెర (వెల్లాల/వడ్డెల) రాజులు మరియు స్థానిక ప్రముఖుల సేవలు:




చరిత్రలో వివిధ కాలాల్లో ఈ ప్రాంతాన్ని పరిపాలించిన వడ్డెర సంబంధిత పాలకులు మరియు స్థానిక నాయకులు ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకున్నారు. ఆలయ ప్రాకారాల నిర్మాణం, నదీ తీర ప్రాంతాల అభివృద్ధిలో వీరు శ్రమదానం మరియు ఆర్థిక విరాళాలు అందించారు.

విజయనగర సామ్రాజ్యం – శ్రీకృష్ణదేవరాయలు మరియు అచ్యుతరాయల స్వర్ణయుగం:

విజయనగర రాజుల కాలంలో శ్రీకాళహస్తి ఆలయం అత్యున్నత శిఖరాలను తాకింది.

సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు 1516 సంవత్సరంలో ఒడిశా గజపతులపై విజయం సాధించిన జ్ఞాపకార్థం ఆలయానికి తూర్పు వైపున సుమారు 120 అడుగుల ఎత్తు గల భారీ రాజగోపురాన్ని, వంద స్తంభాల మండపాన్ని నిర్మించారు. శ్రీకృష్ణదేవరాయల సోదరుడైన అచ్యుతరాయలు తన పట్టాభిషేక మహోత్సవాన్ని రాజధాని కంటే ముందే 1529లో ఇక్కడి పదహారు కాళ్ల మండపంలో నిర్వహించుకున్నారు.

మహాకవి ధూర్జటి ఇక్కడే శ్రీకాళహస్తీశ్వర శతకాన్ని రచించారు.

ఆలయ విశిష్టత మరియు చారిత్రక ఐతిహాసాలు:

వాయు లింగం: పంచభూత స్థలాలలో ఇది వాయులింగం కావడం వల్ల గర్భగుడిలోని దీపాలు నిత్యం గాలికి రెపరెపలాడుతుంటాయి.

నిధులు మరియు ఇసుక మహిమ: చరిత్రలో ఈ పవిత్ర క్షేత్రం ఎంతో సిరిసంపదలతో వర్ధిల్లింది. ఇక్కడి పురాతన కాలం నాటి నేలలు, స్వర్ణముఖి నదీతీర ప్రాంతాలు మరియు ఇసుక ప్రవాహాలలో నాటి రాజులు సమర్పించిన విలువైన కానుకలు, నిధులు లభించాయని స్థానిక చరిత్ర చెబుతుంది. ఇదంతా ఇక్కడి దైవ సంకల్పం మరియు మహిమగా భక్తులు విశ్వసిస్తారు.

ఎలాంటి విపత్తులు వచ్చినా చెక్కుచెదరకుండా, శాతవాహనులు, పల్లవులు, చోళులు, కాకతీయులు, రెడ్డి రాజులు, గజపతి రాజులు, విజయనగర రాజుల హస్తాలతో పరిఢవిల్లిన శ్రీకాళహస్తి క్షేత్రం నేటికీ కోట్లాది మంది భక్తుల కొంగుబంగారంగా భాసిల్లుతోంది

# 720 సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రాచీన సనాతనధర్మ సంస్కృతిని కాకతీయుల ఆధ్యాత్మిక శిల్పకళావైభవాన్ని భావితరాలకు అందిద్దాం







**జగిత్యాల జిల్లా పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**

720 సంవత్సరాల క్రితం నిర్మించిన కాకతీయ కాలంనాటి శ్రీచెన్నకేశవనాథ త్రికుటాలయం తెలంగాణ ఆధ్యాత్మిక,చారిత్రక సంస్కృతిక,శిల్పకళా వైభవానికి ప్రతీక యని జగిత్యాల జిల్లాఅదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్, జగిత్యాల శాసనసభ్యులు డా: ఎం.సంజయ్ కుమార్ లు సంయుక్తంగా తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా రాయికల్ పట్టణం లోని శ్రీ చెన్నకేశవనాథ పంచముఖ లింగేశ్వర స్వామి గుడికోట రాయికల్ లో జగిత్యాల పర్యాటకశాఖ ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ పర్యవేక్షణలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా:ఎం.సంజయ్ కుమార్, జగిత్యాలజిల్లా అదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్ లు ముందుగా ఆలయంలోని శ్రీ పంచముఖలింగేశ్వర, శ్రీదేవి భూదేవి సామెత వెంకటేశ్వరస్వామి ,సూర్యనారాయణ స్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ మంటపంలో ఏర్పాటు చేసిన పర్యాటకదినోత్సవ వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అదనపు కలెక్టర్ రాజాగౌడ్ లు జ్యోతిప్రజ్వలన చేసిన , తర్వాత సభాసమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ చెన్నకేశవనాథ ఆలయం శాలివాహన శకం 11వ శతాబ్దం చాళుక్యుల కాలంలో ప్రారంభమైన ఈ ఆలయం 1304వ సంవత్సరం కాకతీయుల రాజు ప్రతాపరుద్రుడి కాలంలో ఈ శ్రీ చెన్నకేశవనాథ ఆలయం అభివృద్ధి చెందినదని చారిత్రక వివరాలు పేర్కొంటున్నాయన్నారు.ఈ త్రికుటాలయం తెలంగాణ చారిత్రక,సంస్కృతిక,శిల్పకళా వైభవానికి ప్రతీక. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా ఈ చారిత్రక ప్రాధాన్యతను మరింత వెలుగులోకి తీసుకువచ్చి ఆలయ పరిసరాలు అభివృద్ధి చేసి రాబోయే తరాలకు ఈ అపూర్వ వారసత్వ సంపదను భద్రపరిచి అందిద్దాం అన్నారు.

ఈ శ్రీచెన్నకేశవనాథ ఆలయ చారిత్రక సంపదను కాపాడాల్సిన బాధ్యత మనందరిదని,ఈ త్రికుటాలయానికి రాయికల్ పట్టణప్రజల అవసరాల నిమిత్తం నిధులు కేటాయించి కార్యక్రమాల కొరకు కోటి రూపాయలతో మంటపాన్ని ఏర్పాటు చేశామన్నారు. పర్యాటక, పురావస్తు శాఖల సహకారంతో అభివృద్ధి చేస్తామని పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి ఆలయానికిఅనుగుణంగా ప్రణాళికలు తయారుచేసి చేసి గుడికోట త్రికుటాఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. శ్రీ చెన్నకేశవనాథఆలయ అభివృద్ధికి ఆలయకమిటీ అందజేసిన వినతిపత్రం కు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

ప్రపంచంలో కొన్నిదేశాలు పర్యాటక రంగంపై ఆధారపడి అభివృద్ధి సాధిస్తున్నాయి. రైసింగ్ తెలంగాణ 2047వ సం:లో భాగంగా 50 వేల కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పురాతన కట్టడాలు కాపాడుతూ పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అనంతరం జగిత్యాల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ మాట్లాడుతూ రాయికల్ శ్రీ చెన్నకేశవనాథ త్రికూట ఆలయం లో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు.

శ్రీ చెన్నకేశనాథ త్రికూటఆలయం ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రాచీనసంస్కృతిక,శిల్పకళకు నిదర్శనం. ఈ ఆలయ అభివృద్ధికి జగిత్యాలజిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అనుమతి తో పర్యాటక, పురావస్తు శాఖలతో ఆలయానికి అనుగుణంగా ప్రణాళికలు తయారుచేసి అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ కట్కాశీరవీందర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు రాయికల్ శ్రీ చెన్నకేశవనాథ ఆలయంలో నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని తెలుపుతూ, వర్షంపడితే ఆలయశీ లోని మూల విరట్ల పై నీరుపడుతుందని అది అది అపవిత్రం కాకుండా పురావస్తు శాఖ వారు అనుమతితో మరమ్ త్తులు చేయాలని మరియు ఆలయానికి వాస్తూ ప్రకారం ప్రహరీగోడ అవసరముందని వాటికి నిధులు కేటాయించి శ్రీ చెన్నకేశవనాథ త్రికూట ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను కోరారు.

అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో పాల్గొని తెలంగాణ గేయ బృందా నాట్యాలను ప్రదర్శించి పలువురుని ఆకట్టుకున్నారు.

జగిత్యాల జిల్లాలో ప్రపంచ పర్యాటకదినోత్సవ సందర్భంగా జిల్లావ్యాప్తంగా పాఠశాలలో క్రీడాపోటీలు, వ్యాసరచనపోటీలు నిర్వహించి, ఉత్తమప్రతిభ కనబరిచిన 180 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అదనపు కలెక్టర్ రాజాగౌడ్ చేతుల మీదుగా ప్రశంసపత్రాలతో మెడల్స్ తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల తహసిల్దార్ ఎస్.నాగార్జున ,ఆత్మ చైర్మన్ కాట్పల్లిగంగారెడ్డి, మునిసిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్, వైస్ చైర్మన్ సౌజన్యశ్రీధర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ టి.మనోహర్ గౌడ్ ఫ్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, మున్సిపల్ మాజీచైర్మన్ హనుమాన్లు జగిత్యాలజిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, డి.వై.ఎస్.ఓ.రవి, వివిధశాఖల అధికారులు,స్థానిక కౌన్సిలర్లు, మండల నలుమూలల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు మరియువివిధమండలాలపాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ భాషోపాధ్యాయులకు ఆర్.యు.పి.పి.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ భగవద్గీతల ప్రధానం, ఘన సన్మానం

**రాయికల్ పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**

జిల్లా స్థాయి, మండల స్థాయి ఉత్తమ భాషోపాధ్యాయ అవార్డు లు పొందిన హిందీ భాషోపాధ్యాయులకు ఆర్.యు.పి.పి.టి.ఎస్ రాయికల్ మండల, జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించి భగవద్గీతలను ప్రధానం చేసారు. సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లేక్సమావేశం ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగింది

ఈ సందర్భంగా విరామ సమయంలో హిందీ సబ్జెక్టు లో జిల్లా స్థాయి అవార్డు పొందిన జాదవ్ వసంతరావు, తిరుకోవెల నారాయణ, మండల స్థాయి అవార్డులు పొందిన మ్యాకల శంకరయ్య, శీలలం పద్మజ, వడ్లకొండ ధనలక్ష్మి, షాజిద్ రిహానా లకు రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్.యు.పి.పి.టి.ఎస్) జగిత్యాల జిల్లా, రాయికల్ మండల శాఖల పక్షాన జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, మండల అధ్యక్షులు మోర నరహరి లు కాంప్లెక్స్ హిందీ భాషోపాధ్యాయులు ఘనంగా శాలువాలతో సత్కరించి,



భగవద్గీత ప్రదానం చేసారు. ఈ సందర్భంగా వారు ఉత్తమ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తు లో రాష్ట్ర, జిల్లా స్దాయిలో మరిన్ని అవార్డు లు జాతీయభాష అభివృద్ధికి దోహదపడాలని, జాతీయ భాష జాతీయభావాలను పెంపొందిస్తుందని, హిందీ ఉపాధ్యాయులు ఆదిశగా ప్రయత్నం చేయాలని, ఈదేశంలో ఉన్నవారందరు ఈ భూమి నా తల్లి నేను భూమి పుత్రుండను అనే భావన తో మాతృభూమి పట్ల దేశభక్తి భావన కలిగి వుండాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్స్ యం.డి సయిూద్ పాషా, మేన్నేని నీలిమ, రాపర్తి నర్సయ్య, బొంగోని మల్లయ్య, రంగు రమేష్, ఆర్.నగేష్, ఎ.గంగాధర్, రాజేశం, కె. యశోద, గోసికొండ సుజాత, మాదాసు రమ, బి.రాధ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ కురుమ పల్లి చిరుపుల్ల మల్లేష్



**రాయికల్ పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**

జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన చిరుపుల్ల మల్లేష్ బీజేపీ ఓబీసీ మోర్చా జగిత్యాల జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ నియమితులైనరు ఈ సందర్భంగా చిరుపూల్ల మల్లేష్ మాట్లాడుతూ నాకిచ్చిన బాధ్యతలను జగిత్యాల జిల్లా అభివృద్ధికి ముందుండి పోరాడుతానని ఏలాంటి సమస్యలైనా ప్రజలకు పార్టీ కార్యకర్తలకు తెలిసే విధంగా మేదులుతానని ఆయన అన్నారు నాకు ఈ పదవి ఇచ్చిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు సందర్భంగా గ్రామస్తులు పలువురు బిజెపి నాయకులు శు భాకాంక్షలు తెలియజేసారు

## నేను మంగళగిరిలో పుట్టలేదు.. కానీ మంగళగిరి నా సొంతం: మంత్రి నారా లోకేష్

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**
**: మంగళగిరి:**
మంగళగిరి గడ్డతో తనకంటూ విడదీయరాని బంధం ఉందని, తాను ఇక్కడ పుట్టి పెరగకపోయినా మంగళగిరి మాత్రం తన పూర్తిగా సొంతమని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మంగళగిరి ప్రజలతో తన అనుబంధం రాజకీయాలకు అతీతమైనదని ఆయన ఉద్ఘాటించారు.
?గత ఎన్నికల అనుభవాలను గుర్తుచేసుకుంటూ, 2019లో జరిగిన ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చవిచూశానని, ఆ ఓటమే తనలో కసిని, ప్రజలకు సేవ చేయాలన్న తపనను మరింత పెంచిందని లోకేష్ తెలిపారు. ఆ తర్వాతి పరిణామాల్లో ప్రజలు తనపై చూపిన నూతన విశ్వాసాన్ని ఆయన కొనియాడారు. తాము కేవలం 53 వేల ఓట్లు మాత్రమే అడగగా, ప్రజలు ఏకంగా 92 వేల భారీ ఓట్లతో గెలిపించి చారిత్రక విజయాన్ని అందించారని, దీంతో తనపై ప్రజల పట్ల బాధ్యత మరింత పెరిగిందని ఆయన వివరించారు.



?ప్రతిక్షణం మంగళగిరి అభివృద్ధి గురించే ఆలోచిస్తానని, నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేసి తీరుతానని మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు. హామీలను నిలబెట్టుకోవడమే తన ప్రథమ కర్తవ్యమని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆయన తేల్చిచెప్పారు.

## చిలకలూరిపేటలో విషాదం: ఆర్టీసీ బస్సు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**
**చిలకలూరిపేట:**
పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక అడ్డరోడ్డు సెంటర్‌లో ఆర్టీసీ బస్సు వెనుక టైరు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ అకస్మాత్తు పరిణామంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది.

**ప్రమాదం జరిగిన తీరు:**
తిరుపతి నుండి రాజమండ్రి వైపు వెళ్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ/ఎక్స్‌ప్రెస్ బస్సు చిలకలూరిపేట అడ్డరోడ్డు సెంటర్ వద్దకు చేరుకుంది. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ నిమిత్తం లేదా బస్సు బార్‌గేట్స్ వద్ద వేగం తగ్గించి నెమ్మదిగా కదులుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బస్సు వెనుక టైరు ప్రమాదవశాత్తు ఆ వ్యక్తి పైనుంచి వెళ్లడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

**పోలీసుల దర్యాప్తు:**
ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి వివరాలు



సేకరించేందుకు ప్రయత్నించారు. అయితే మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లభించకపోవడంతో అతడు ఎవరనే దానిపై స్పష్టత రాలేదు.
ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, చుట్టుపక్కల సీసీటీవీ ఫుటేజ్ పరిశీలిస్తున్నారు. మృతుడు ఎవరనే కోణంలోనూ, స్థానిక కూడళ్లలో మరియు చుట్టుపక్కల పోలీస్ స్టేషన్లలో మిస్సింగ్ కేసుల ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేశారు.

## కొత్త పింఛన్లకు దరఖాస్తుల వెల్లువ.. 13 లక్షలకు పైగా అప్లికేషన్లు



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**
,ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పింఛన్ల జారీ కోసం ప్రజల నుండి భారీ స్పందన లభిస్తోంది. రాష్ట్రంలో కొత్త పింఛన్ల కోసం వివిధ కేటగిరీల కింద ఏకంగా 13.65 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

**వివిధ కేటగిరీల వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలు:**
**వృద్ధాప్య పింఛన్లు**: అత్యధికంగా 6.88 లక్షల వృద్ధాప్య పింఛన్ దరఖాస్తులు వచ్చాయి.
**వితంతు పింఛన్లు**: 2.97 లక్షల వితంతు పింఛన్ల కోసం అప్లై చేసుకున్నారు.
**దివ్యాంగ పింఛన్లు:** 1.81 లక్షల దివ్యాంగ పింఛన్ దరఖాస్తులు అందాయి.
**చేనేత పింఛన్లు:** 21,565 చేనేత పింఛన్ దరఖాస్తులు నమోదయ్యాయి.
**గీత కార్మికులు:** కల్లుగీత కార్మికుల నుండి 16,430 దరఖాస్తులు వచ్చాయి.
**మత్స్యకారులు:** మత్స్యకారుల కేటగిరీలో 31,825 అప్లికేషన్లు దాఖలయ్యాయి.
**ఒంటరి మహిళలు**: ఒంటరి మహిళల నుండి 9,201 దరఖాస్తులు అందాయి.
**డప్పు కళాకారులు**: డప్పు కళాకారుల కేటగిరీ నుండి 50,972 దరఖాస్తులు వచ్చాయి.
**చర్మకారులు:** చర్మకారుల నుండి 67,853 అప్లికేషన్లు వచ్చాయి.
**హిజ్రాలు:** హిజ్రా కేటగిరీలో 800 దరఖాస్తులు దాఖలయ్యాయి.
ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీల వారీగా అర్హులైన లబ్ధిదారుల నుండి పెద్ద ఎత్తున దరఖాస్తులు రాగా, వీటిలో కేవలం ఐదు కేటగిరీలకు సంబంధించే సుమారు 1.42 లక్షలకు పైగా దరఖాస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఈ దరఖాస్తులను పరిశీలించి త్వరలోనే అర్హులకు పింఛన్లు మంజూరు చేసేందుకు తగిన చర్యలు తీసుకోనుంది.

## ఉద్రిక్తంగా 'చలో విజయవాడ'.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నిర్బంధం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: పెన్ పవర్, సెప్టెంబర్ 28 : విజయవాడ:**
నోషనల్ ఇంక్రిమెంట్లు, పదోన్నతులు మరియు పెండింగ్ బకాయిల పరిష్కారం కోసం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తలపెట్టిన 'చలో విజయవాడ' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఆందోళనకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నిరసనకారులను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు.
ఉద్రిక్త వాతావరణం మరియు పోలీసుల చర్యలు:
విజయవాడ నగరానికి తరలివచ్చిన సచివాలయ ఉద్యోగులను ముందస్తుగా నివారించేందుకు, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం పోలీసులు భారీగా మోహరించారు. ఆందోళనకారులు విజయవాడ వైపు వస్తున్న సమయంలో పోలీసులు వారిని ఎక్కడికక్కడ నిలిపివేసి, నిర్బంధించి అదుపులోకి తీసుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.
ప్రభుత్వం తీసుకున్న ప్రత్యామ్నాయ చర్యలు:
మరోవైపు సచివాలయ ఉద్యోగుల డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు కూడా వెల్లడించింది. వార్డు సచివాలయ ఉద్యోగుల కోసం ఏకంగా 2,445 పదోన్నతులు మరియు అప్‌గ్రేడ్ పోస్టులను సృష్టిస్తూ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.
రాజకీయ విమర్శలు మరియు ఖండన:
శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సచివాలయ ఉద్యోగులపై పోలీసులు వ్యవహరించిన తీరును, వారిని అడ్డుకుని నిర్బంధించడాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) తీవ్రంగా ఖండించింది. ఉద్యోగుల హక్కులను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది.

## జగిత్యాల జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ కురుమ పల్లి చిరుపుల్ల మల్లేష్



**రాయికల్ పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలశీ కుర్మపల్లి గ్రామానికి చెందిన చిరుపుల్ల మల్లేష్ బీజేపీ ఓబీసీ మోర్చా జగిత్యాల జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ నియమితులైనరు
ఈ సందర్భంగా చిరుపుల్ల మల్లేష్ మాట్లాడుతూ నాకిచ్చిన బాధ్యతలను జగిత్యాల జిల్లా అభివృద్ధికి ముందుండి పోరాడుతానని ఏలాంటి సమస్యలైనా ప్రజలకు పార్టీ కార్యకర్తలకు తెలిసే విధంగా మేదులుతానని ఆయన అన్నారు నాకు ఈ పదవి ఇచ్చిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు సందర్భంగా గ్రామస్తులు పలువురు బిజెపి నాయకులు శు భాకాంక్షలు తెలియజేసారు

## చరిత్రను రాబోవు తరానికి అందించాలంటే తప్పనిసరి చెన్నకేశవనాథఆలయాన్ని మరమ్మతులు చేయండి

**రాయికల్ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: పెన్ పవర్, సెప్టెంబర్ 28**
జగిత్యాల జిల్లా రాయికల్ గుడి కోట శ్రీ చెన్నకేశవనాథ స్వామి ఆలయ అభివృద్ధి పరిరక్షణకు సంబంధించిన సమస్యలను పరిష్కరించవలసిందిగా రాయికల్ పట్టణంలో జరిగే ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా కలెక్టర్ రాజా గౌడ్ అలాగే ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దేవదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విక్రమ్ లకు ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి వినతి పత్రలు ఇచ్చారు
పట్టణంలోని చరిత్రక గుడి కోట త్రికుటాలయం ఎంతో ప్రాచీనమైన మరియు ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ఆలయము ఆలయాణానికి చరిత్రక ప్రాధాన్యత ఉన్నప్పటికీ ప్రస్తుతము పలు సమస్యలు నెలకొని ఉన్నాయి భక్తులు ప్రజలు పట్టణంలోని చరిత్రక గుఢీకోట త్రికుటాలము పంచముఖ లింగేశ్వర స్వామి ఆలయము ఎంతో ప్రాచీనమైన ఆధ్యాత్మిక చరిత్రక వార సత్వ సంపదగా ఉంది ఒకే ప్రాంగణంలో పంచముఖ లింగేశ్వర స్వామి శ్రీ కేశవనాథ స్వామి మరియు సూర్యనారాయణ స్వామి కొలువై ఉన్న ఈ ఆలయానికి ప్రత్యేకమైన చరిత్రకా శిల్పకళ ప్రాధాన్యత ఉంది స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యను మీ దృష్టికి తీసుకురావడశీ జరిగింది
ప్రధాన సమస్యలు గుడి కోట త్రికుటాలయం లోని పురాతన కట్టడాలు శిల్పాలు మరియు ఆలయ



నిర్మాణానికి మరమ్మతులు చేపట్టి చరిత్రక కట్టడం గా పరిరక్షించాలి అవసరమైన నిధులు కేటాయించి దేవదాయ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపట్టాలి వర్షాకాలంలో ఆలయ శిథిలాలలో మరమతులేక మూల విరాట్ లపై వర్షపు నీరు నిలిచి పోవడం వల్ల భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయి కావున సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలి గుడి కోట చుట్టూ ప్రహరి గోడ రక్షణకంచె ఏర్పాటు చేయాలని ఆలయ స్థలాన్ని పరిరక్షించాలి ఆలయానికి సంబంధించిన స్థలము అక్రమాలకు గురికాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆడెపు రాజమౌళి వినతిపత్రంలో విన్నవించాడు
ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక వసతులు పరిశుభ్రత మరుగుదొడ్లు త్రాగునీరు మరియు ఇతర సౌకర్యాలు కల్పించి ఆలయ పరిసరాలను అభివృద్ధి చేయాలని ప్రస్తుతము ఒకరే పంతులు వివరిస్తున్నారు కావున ఇంత పెద్ద ఆలయాన్ని పరిరక్షించేందుకు మరో పూజారిని నియమించి కార్యక్రమాలు నిర్వహించడానికి మరొక పంతుల్ని నియమించాలని మా యొక్క వినతి ఇంత చరిత్ర ఉన్న ఆలయానికి సంబంధించినటువంటి కళాతోరణాలను ఊరికి ఇరువైపులా నిర్మించాలని జగిత్యాల రోడ్డు అలాగే కోరుట్ల రోడ్డు మరియు ఇటిక్యాల రోడ్డు నిర్మల్ నుంచి వచ్చే రామాజీపేట రోడ్ లో కళా తోరణాలు నిర్మించి కాశీ తర్వాత దక్షిణ కాశీగా పేరు ప్రఖ్యాతలు చెందింది కాబట్టి కలెక్టర్ ఎమ్మెల్యే దేవదాయ శాఖ అధికారులు గుడికోట త్రికోటాలయాన్నీ అభివృద్ధి పరిచి చరిత్రక పరిరక్షణకు అవసరమైన నిధులు మంజూరు చేసి ఇట్టి గుడిని అభివృద్ధి పరిచే భక్తుల ఆశలు నెరవేర్చి ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ఉండాలని రాజమౌళి వినతి పత్రంలో కోరారు
ఈ కార్యక్రమంలో రాయికల్ తాసిల్దార్ నాగార్జున మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ హనుమ దేవాలయ చైర్మన్ దాసరి గంగాధర్ మాజీ కౌన్సిలర్ మేకల కాంతారావు, పత్రిక విలేకరి గట్టుపల్లి నరేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు పెడివెల్లి నరసయ్య లు పాల్గొన్నారు

## యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలపై చార్జీలు.. కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక నోటీసులు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: పెన్ పవర్, సెప్టెంబర్ 28 :**
న్యూఢిల్లీ:యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వాణిజ్య లావాదేవీలపై నూతనంగా ప్రతిపాదించిన ఎండీఆర్ (మర్చెంట్ డిస్కౌంట్ రేట్) చార్జీల విధానంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ కొత్త విధానాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిటిషన్)పై ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపి కేంద్ర ప్రభుత్వానికి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరియు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) సంస్థలకు నోటీసులు జారీ చేసింది.
అయితే, ఈ కొత్త ఎండీఆర్ విధానంపై మధ్యంతర స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన అధికారిక నోటిఫికేషన్‌పై కూడా ఎలాంటి స్టే ఇచ్చేందుకు కోర్టు అంగీకరించలేదు.
వివాదం అసలు నేపథ్యం మరియు పిటిషన్ వివరాలు:
రాబోయే అక్టోబర్ 15 నుండి రూ.2,000 మించిన యూపీఐ వాణిజ్య చెల్లింపులపై 0.4 శాతం ఎండీఆర్ చార్జీని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ అడ్వకేట్ అంజన్ దత్తా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.




చట్టబద్ధతపై సవాలు: 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్, 2007'లోని సెక్షన్ 10ఏ సవరణను పిటిషన్‌లో తీవ్రంగా వ్యతిరేకించారు. ఏ విధమైన విస్తృత ప్రజా సంప్రదింపులు లేకుండా, ఎలాంటి పకడ్బందీ చట్టబద్ధత లేని నిబంధనల ద్వారా ఎగ్జిక్యూటివ్‌కు ఇష్టానుసారంగా చార్జీలు విధించే అధికారం కట్టబెట్టడం సరికాదని పిటిషన్‌లో పేర్కొన్నారు.
?రూపే కార్డ్ వర్సెస్ యూపీఐ వివక్ష: రూపే డెబిట్ కార్డ్ లావాదేవీలకు 'జీరో-చార్జ్' విధానాన్ని కొనసాగిస్తూ, యూపీఐ లావాదేవీలపై మాత్రం రూ.2,000 దాటితే చార్జీలు విధించడం పక్షపాతధోరణికి నిదర్శనమని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు.
?కేంద్ర ప్రభుత్వం మరియు అధికారుల వాదన:
?ఈ వాదనలపై కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎన్. వెంకటరామన్ వాదనలు వినిపిస్తూ, ఈ విధానం వల్ల సుమారు 96 శాతం మంది సాధారణ యూపీఐ వినియోగదారులపై ఎలాంటి భారం పడదని స్పష్టం చేశారు. ఇది పూర్తిగా సాంకేతికమైన అంశమని, కేవలం వ్యాపారులు, బ్యాంకులు మరియు సర్వీస్ ప్రొవైడర్ల మధ్య మర్చెంట్ ఎకోసిస్టమ్‌కు మాత్రమే వర్తిస్తుందని, సాధారణ కస్టమర్లకు ఎలాంటి చార్జీలు ఉండవని తెలిపారు.
?కోర్టు ఆదేశాలు:
?యూపీఐ వాణిజ్య లావాదేవీలపై కొత్త చార్జీల విధానం అమలుకు సంబంధించి పూర్తి ప్రాతిపదికపై సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను వాయిదా వేసింది.

## సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వలేం: మంత్రి డోలా



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: పెన్ పవర్, సెప్టెంబర్ 28 :,**
**అమరావతి:**
గ్రామ,వార్డుసచివాలయఉద్యోగులసమస్యలను మరియు డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించినప్పటికీ, వారు మళ్లీ ఆందోళనల బాట పట్టడం వెనుక అసలు ఆవశ్యకత ఏమిటో అర్థం కావడం లేదని రాష్ట్ర మంత్రి డీబీవీ స్వామి (డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి) ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగుల ప్రధాన డిమాండ్ అయిన నోషనల్ ఇంక్రిమెంట్ల మంజూరు ప్రస్తుత పరిస్థితుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపినముఖ్యమైనవివరాలుమరియు వాదనలు:
ఇంక్రిమెంట్లపై స్పష్టమైన వివరణ: అసలు ఈ నోషనల్ ఇంక్రిమెంట్లు అనేవి ప్రభుత్వంలో మరెవరికీ లేవని, అలాంటి సదుపాయం లేనప్పుడు కేవలం సచివాలయ ఉద్యోగులకుమాత్రం ఎలా అమలు చేయగలమని మంత్రి ప్రశ్నించారు. గత సేవలను గుర్తుచేస్తూ హితవు: గతంలో కేవలం రూ.15 వేల ప్రారంభ వేతనంతో సుమారు రెండేళ్లపాటు సచివాలయ ఉద్యోగులు ఎంతో నిబద్ధతతో పనిచేశారని, ఆ సమయంలో వారు పడిన శ్రమను ప్రభుత్వం గుర్తిస్తోందని తెలిపారు. అయితే ఆ రోజుల్లో ఎలాంటి వ్యతిరేకత లేకుండా పనిచేసి, ఇప్పుడు ప్రభుత్వమే స్వయంగా అండగా నిలిచి వ్యవస్థను నడుపుతున్న తరుణంలో అనవసరంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం ఏమాత్రం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రభుత్వ విధానం మరియు ఉద్యోగుల బాధ్యత: ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిగా సానుకూల దృక్పథంతో ఉందని, ఎక్కడా సంక్షేమానికి లోటు రానివ్వమని మంత్రి పేర్కొన్నారు. అయితే ఆర్థిక పరమైన అంశాలను, నిబంధనలను పక్కనపెట్టి అసాధ్యమైన డిమాండ్ల కోసం ఆందోళనలు చేయడం వల్ల ప్రజలకు అందే సేవలకు అంతరాయం కలుగుతుందని, ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## ట్రాఫిక్ కష్టాలు.. లారీల ఇష్టారాజ్యం వెనుక అసలు వాస్తవాలు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: పెన్ పవర్, సెప్టెంబర్ 28 :,**
తుళ్లూరు:రాజధాని అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు మండలం తుళ్లూరు గ్రామంలో ప్రధాన కూడలి వద్ద రహదారుల వెంబడి లారీలు ఇష్టారాజ్యంగా తిరుగుతుండటంతో ప్రజలు తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత ఇసుక ఇస్తామని గొప్పలు చెప్పినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయి. ఎక్కడా ఒక్క ఇంటికి కూడా సక్రమంగా ఇసుక ఇచ్చిన దాఖలాలు లేకపోగా, ఇసుక రవాణా మాత్రం విచ్చలవిడిగా సాగిపోతోందనిస్థానికులుతీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.
**కమిషన్ల దందా..** ఓవర్‌లోడ్ లారీల స్వైరవిహారం:
ప్రభుత్వ పెద్దలు మరియు అధికారుల అండదండలతోనే ఇసుక బళ్లు నిబంధనలను గాలికివదిలేసిరోడ్లపైయథేచ్ఛగాతిరుగుతున్నాయనే తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రవాణా అనుమతులు, లైసెన్సులు అనేవి నామమాత్రంగా మారిపోయాయని, ప్రతి లారీకి, ప్రతి ట్రిప్పునకు సంబంధిత అధికారులకు భారీగా కమిషన్లు ముడుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఎటువంటి పర్మిట్లు, లెక్కపత్రాలు లేకుండా



ఇష్టానుసారంగా ఓవర్‌లోడ్‌తో లారీలు పరుగులు పెడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.
**ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర నరకం:**
పాఠశాలల వేళల్లో ప్రమాదకర సంచారం: ముఖ్యంగా ఉదయం, సాయంత్రం పాఠశాలలు, కళాశాలల సమయాల్లోనే ఈ భారీ లారీలు విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు రోడ్లపై నడవడానికి తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు.
**దుమ్ము, ధూళి సమస్యలు:** తుళ్లూరుతో పాటు పరిసర ప్రాంతాల్లో లారీలు అధిక వేగంతో, భారీ శబ్దాలతో వెళ్లడం వల్ల రోడ్లపై విపరీతంగా దుమ్ము లేస్తోంది. ఈ దుమ్ము అలర్జీ కారణంగా చిన్నారులు, వృద్ధులు తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు.
కూటమి ప్రభుత్వ హయాంలో ఇసుక విధానం పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైందని, అధికారుల చేతివాటం వల్ల ప్రజలు నానా తంటాలు పడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఇసుక పేరుతో సాగుతున్న ఈ అక్రమ రవాణాను, ఓవర్‌లోడ్ లారీల ఇష్టారాజ్యాన్ని పూర్తిగా కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆ ఫార్ములానే నన్ను గెలిపించింది: లోకేష్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్నికల్లో గెలుపు మజా ఇస్తుందని.. ఓడిపోతే.. నీరసం వస్తుందని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. అయితే.. గెలుపుతోపాటు ఓటమిని కూడా బలంగా తీసుకోవాలని సూచించారు. 2019లో తాను ఓడిపోయినప్పుడు.. అనేక అవమానాలు ఎదురయ్యాయని తెలిపారు. అయితే.. వాటిని సవాలుగా తీసుకుని.. మళ్లీ ఓడిపోయిన చోటే పోటీ చేయాలని అనుకున్నట్టు తెలిపారు. ఎందుకు ఓడిపోయామో అధ్యయనం చేసి.. దానిని సరిచేసుకుని ముందుకు సాగానని చెప్పారు. ఇదే ఫార్ములా నాయకులకు వర్తిస్తుందన్నారు.ఓటమి తర్వాత కుంగిపోయి.. నియోజనకవర్గాలకు దూరంగా ఉంటే ఇబ్బందులు పెరుగుతాయన్నారు. తాను ఓడిపోయినా.. నియోజకవర్గంలో పర్యటించి ప్రజలను నిరంతరం కలుసుకుని.. వారికి హామీలు ఇచ్చానని గుర్తు చేసుకున్నారు. ఆ నమ్మకమే తనను 93 వేల ఓట్ల మెజారిటీతో గెలిచేలా చేసిందని లోకేష్ వివరించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఎటు చూసినా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. ప్రతి విషయాన్నీ రాజకీయ కోణంలోనేకాకుండా.. ప్రజల కోణంలో తాను ఆలోచన చేస్తానన్నారు.తాజాగా సోమవారం ఉదయం మంగళగిరి నియోజకవర్గంలోని 347 మంది పేదలకు ఇళ్ల పట్టాలను నారా లోకేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పట్టాల సమస్య పరిష్కరిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టుదలతో పనిచేస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు 2 వేల కోట్ల రూపాయల విలువైన ఇళ్ల పట్టాలను పేదలకు పంపిణీ చేశామని వివరించారు. ఇక ముందు కూడా ఈ యజ్ఞం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా పట్టాదారులకు బట్టలు పెట్టి.. కానుకలు అందించారు. ఉచితంగానే రిజిస్ట్రేషన్ చేయించారు.

**చేసింది చెప్పాలి..**

ప్రతి ఎమ్మెల్యే తమ తమ నియోజకవర్గాల్లో పర్యటించాలని లోకేష్ పిలుపునిచ్చారు. చేసింది చెప్పుకోవాలన్నారు. ప్రభుత్వ పరంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని.. వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అదేసమయంలో ఎమ్మెల్యేలు వ్యక్తిగతంగా చేస్తున్న మంచిని కూడా ప్రజలకు వివరించాలని సూచించారు. టీడీపీ చేపట్టిన ఇంటింటికీ కార్యక్రమం హిట్ అయిందన్నారు. వచ్చే ఏడాది కూడా ఈ కార్యక్రమం మరోసారి సాగుతుందన్నారు. ఎన్నికల లోగా.. మూడు సార్లయినా.. ప్రతి మంత్రి, ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ తిరిగేలా ప్రజలకు మంచిని వివరించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.

# బొత్స కోటలో మొదలైన ప్రకంపనలు.. టెన్షన్ లో పెద్దాయన!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ సీనియర్ నేత, మండలిలో విపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణకు సొంత నియోజకవర్గం చీపురుపల్లిలో రాజకీయం గట్టి సవాల్ విసురుతోందని అంటున్నారు. చీపురుపల్లి నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, దాదాపు 15 ఏళ్లపాటు మంత్రిగా పనిచేసిన బొత్స ఇప్పుడు తన రాజకీయ జీవితంలోనే ఎన్నడూ లేనంత విధంగా తిరుగుబాటు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ముందుగా మేనల్లుడు చిన్న శ్రీను ఇచ్చిన షాక్ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటుండగా, ఇప్పుడు కేడర్ కూడా బొత్సకు బైబై చెప్పేస్తుండటం హాట్ టాపిక్ అవుతోంది.విజయనగరం జిల్లా చీపురుపల్లి బొత్స సొంత నియోజకవర్గం. ఇక్కడ నుంచి ఆయన మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2004, 2009, 2019ల్లో ఎమ్మెల్యేగా గెలిచిన బొత్స ఆ మూడు సార్లు మంత్రి పదవి దక్కించుకున్నారు. అమాత్య పదవితో జిల్లాలో తిరుగులేని ఆధిపత్యం చెలాయించడంతోపాటు రాష్ట్రస్థాయి నాయకుడిగానూ ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి ఉత్తరాంధ్రలో మిగిలిన నాయకులు అందరికంటే ఎక్కువగా ప్రచారం దక్కించుకున్నారు. ఇక వైసీపీ చేరిన తర్వాత కూడా బొత్స హవాకు ఎదురు ఉండేది కాదని చెబుతున్నారు.2014 ఎన్నికల్లో ఓటమి తర్వాత 2015లో వైసీపీలో చేరిన బొత్స జిల్లాలో తన సొంత సామ్రాజ్యాన్ని మరింతగా విస్తరించుకున్నారని చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ఉంటే.. విజయనగరం జిల్లాలో మాత్రం బొత్స పార్టీ అన్నట్లుగా రాజకీయాలు నడిపారు. ఈ క్రమంలోనే ఉత్తరాంధ్రపైనా పట్టుసాధించి గత ఎన్నికల్లో ఓడిపోయినా ఎమ్మెల్సీ సీటు దక్కించుకున్నారు. అయితే ఇప్పుడు స్థానిక ఎన్నికల ముందు బొత్స పూర్తిగా ఎదురుగాలి అనుభవిస్తున్నట్లు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తన కుమార్తెకు జడ్పీ ఛైర్మన్ పదవి అంటూ ఆయన చేసిన ప్రకటనతో మేనల్లుడు చిన్న శ్రీను వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిపోగా, ఇప్పుడు బొత్స అనుచరులు కూడా చిన్న శ్రీను వెంట నడుస్తామని రాజీనామా ప్రకటనలు చేస్తుండటం ప్రకంపనలు రేపుతోందని చెబుతున్నారు.జడ్పీ మాజీ ఛైర్మన్ చిన్నశ్రీనుకు మద్దతుగా వైసీపీకి చెందిన ఐదుగురు జడ్పీటీసీ మాజీ సభ్యులు ఒకేసారి వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించగా, ఆదివారం బొత్స సొంత నియోజకవర్గంలోని మెరకముడిదాం మండలంలో దాదాపు 13 గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు పార్టీతో తెగతెంపులు చేసుకుంటున్నట్లు ప్రకటించారు. వీరి రాజీనామాతో ఆయా గ్రామాల్లో వైసీపీ తరపున పోటీచేయడానికి సరైన నాయకుడు లేని పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఇదేవిధంగా గరివిడి, గుర్ల, చీపురుపల్లి మండలాల్లో కూడా త్వరలో రాజీనామాలు ఉంటాయని చెబుతున్నారు.ఇలా సొంత నియోజకవర్గంలో బొత్స పునాదులు కదిలేలా పావులు కదుపుతున్న చిన్న శ్రీను జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లోనూ తన అనుచరులను టీడీపీలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం రాజకీయాన్ని మరింత వేడెక్కిస్తోంది. ముఖ్యంగా తన మేనమామలు అయిన బొత్స సత్యనారాయణతోపాటు ఆయన సోదరుడు బొత్స అప్పలనరసయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న చీపురుపల్లి, గజపతినగరం నియోజకవర్గాల్లో వైసీపీ నుంచి భారీ వలసలు ఉండేలా చిన్నశ్రీను పాచికలు వేస్తుండటమే హాట్ టాపిక్ అవుతోంది. చిన్న శ్రీను దూకుడుకి బొత్స కళ్లెం వేయాలని, లేనిపక్షంలో వైసీపీ పార్టీ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని కార్యకర్తలు కోరుకుంటున్నారు. అటు బొత్స కూడా నష్టనివారణకు ఎన్నడూ లేనివిధంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారని చెబుతున్నారు. ఏదిఏమైనా అధికార పార్టీలో చేరడంతో చిన్నశ్రీనుకు అన్నివిధాలా కలిసివస్తుందని చెబుతున్నారు.

# మెగా బ్యాక్ స్టేప్...

**కడప, సెప్టెంబర్ 28, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నమయ్య జిల్లా కొమ్మూరు సమీపంలో ప్రముఖ మౌలిక వసతుల కల్పన సంస్థ మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌కు కేటాయించిన భారీ 2,000 మెగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్‌ను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరమైన, భౌగోళికపరమైన అడ్డంకుల దృష్ట్యా ఈ ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో చేపట్టడం సాధ్యం కాదని, అందువల్ల ప్రాజెక్ట్ కేటాయింపును రద్దు చేయాలని స్వయంగా మేఘా సంస్థే ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేయడంతో కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 2022–2023 కాలంలో రాష్ట్రంలో భారీ ఎత్తున పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేశారు. పర్యావరణహిత హరిత ఇంధన నిల్వ విధానంలో భాగంగా అన్నమయ్య జిల్లా సంబేపల్లి పరిసర ప్రాంతాల్లోని కొమ్మూరు వద్ద 2 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను న్యూ , రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ద్వారా మేఘా సంస్థకు కేటాయించారు. భారీ ఎత్తున పెట్టుబడులు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయనే ప్రచారంతో నాడు అనుమతులు వేగంగా మంజూరైనప్పటికీ.. ప్రాథమిక సర్వే దశలోనే అసలైన పర్యావరణ చిక్కులు తెరపైకి వచ్చాయి.ప్రాజెక్టు రద్దుకు గల ప్రధాన సాంకేతిక, పర్యావరణ కారణాలను పరిశీలిస్తే.. ప్రతిపాదిత కొమ్మూరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ అత్యంత సున్నితమైన పర్యావరణ పరిధిలోకి వస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం గుర్తించిన ఎగువ, దిగువ జలాశయాలు , ప్రసార మార్గాలు నాగార్జునసాగర్–శ్రీశైలం టైగర్ రిజర్వ్ విస్తరణ ప్రాంతాలు, పరిసర అటవీ శ్రేణులు, శ్రీ లంకమల్లేశ్వర వన్యప్రాణి అభయారణ్యం పరిధిలోకి వస్తున్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం పులుల సంరక్షణ కేంద్రాలు, రక్షిత అటవీ ప్రాంతాల్లో ఇంతటి భారీ తవ్వకాలు, సొరంగాల నిర్మాణం, జల నిల్వలకు అనుమతులు లభించడం దాదాపు అసాధ్యం. తీవ్రమైన అటవీ, వన్యప్రాణి ఆంక్షల వల్ల ప్రాజెక్ట్ సాధ్యపడదని మేఘా సంస్థ నిర్ధారించుకుంది.జాతీయ వన్యప్రాణి బోర్డు నుంచి క్లియరెన్సులు సాధించడం సాధ్యం కాకపోవడం, చట్టపరమైన వివాదాలు తలెత్తే ముప్పు ఉండటంతో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లలేమని మేఘా సంస్థ చేతులెత్తేసింది. ఈ మేరకు సంస్థ చేసిన అభ్యర్థనను క్షుణ్ణంగా పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం.. కేటాయింపులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. కాగితాలపై ఎలాంటి క్షేత్రస్థాయి పర్యావరణ అధ్యయనాలు చేయకుండా గత ప్రభుత్వ హయాంలో గుడ్డిగా అనుమతులు ఇవ్వడం వల్లే ఇప్పుడు ప్రాజెక్టులు అర్ధాంతరంగా రద్దవుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**దాల్మియాకు భూ కేటాయింపులు**

రాయలసీమ పారిశ్రామిక హబ్‌గా మారుతున్న వైఎస్సార్ కడప జిల్లాలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం, కడప జిల్లాలో ప్రముఖ సిమెంట్ తయారీ సంస్థ 'దాల్మియా సిమెంట్స్' భారీ విస్తరణ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో
భాగంగా పరిశ్రమ విస్తరణకు అవసరమైన 250 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.మైలవరం మండలం చిన్నకొమ్మర్ల గ్రామ పరిధిలో ఉన్న దాల్మియా సిమెంట్స్ ప్లాంట్ విస్తరణకు ఈ భూమిని కేటాయించారు. అయితే ఈ కేటాయింపుల్లో ప్రభుత్వం అత్యంత పారదర్శక విధానాన్ని అవలంబించింది. సాధారణంగా పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు కాకుండా, వాస్తవ ఖరీదు ప్రాతిపదికన మాత్రమే ఈ 250 ఎకరాల భూమిని సంస్థకు బదిలీ చేయడం విశేషం. పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తూనే, ప్రభుత్వ ప్రయోజనాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ భూ కేటాయింపు మరియు కొత్త యూనిట్ స్థాపనతో దాల్మియా సిమెంట్స్ తన వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకోనుంది. ప్రస్తుతం ఉన్న 7.23మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యం) నుండి ఏకంగా 9.60 కు ఉత్పత్తిని పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. దీంతో ఈ ప్లాంట్ దక్షిణ భారతదేశంలోనే దాల్మియా గ్రూప్‌నకు చెందిన అత్యంత పెద్ద ఇంటిగ్రేటెడ్ ప్యాక్టరీగా రూపాంతరం చెందబోతోంది.

# జగన్ మరో పరామర్శయాత్ర.. పోలీసులు ఏమన్నారంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్.. ఇటీవల కాలంలో తన పార్టీ నాయకులను పరామర్శించేందుకు బయటకు వస్తున్నారు. వివిధ కేసుల్లో చిక్కుకుని జైలు జీవితం గడుపుతున్న వారిని ఆయన పలకరిస్తున్నారు. అయితే ఈ పరామర్శలు.. యాత్రగా మారుతున్నాయి. అదేసమయంలో బలప్రదర్శనగా కూడా మారుతున్నాయి. దీంతో జగన్ యాత్రలకు వచ్చే వారిని నియంత్రించడం.. పోలీసులకు కూడా సవాల్‌గా మారుతోంది. దీంతో అనుమతులు కూడా ఇవ్వడం లేదు. ఇక, తాజాగా జగన్ మరో పరామర్శయాత్రకు రెడీ అయ్యారు.
ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన వైసీపీ నాయకుడు కాకుమాను రాజశేఖర్ ఇటీవల మృతి చెందారు. విజయవాడ లో వైసీపీ నేతలు నిర్వహించిన డీఎస్సీ–2025పైనిరసనలో ఆయన కూడా పాల్గొన్నారు. అనంతరం.. ఇంటికి వెళ్లిన తర్వాత.. గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఈ ఘటన జరిగి రెండు మూడు రోజులు అయిపోయింది. అయితే.. తాజాగా రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ రెడీ అయ్యారు. దీనికి సంబంధించి ప్రకాశం ఎస్పీకి నాయకులు వినతి ఇచ్చారు.

**షరతులు ..**

వైసీపీ అధినేత జగన్.. మంగళవారం ఉదయం ఒంగోలు వచ్చి.. కాకుమాను కుటుంబాన్ని పరామర్శించేందుకు పోలీసులు ఓకే చెప్పారు. అయితే.. ఎలాంటి ర్యాలీలు, ప్రదర్శనలు.. చేయడానికి వీల్లేదన్నారు. అలాగే.. బ్యానర్లు, ప్లకార్డులు బైక్ ర్యాలీలు చేయరాదని కూడా తేల్చి చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే.. కేసులు తప్పవని హెచ్చరించారు. అయితే.. ఇప్పటివరకు జగన్ చేసిన యాత్రలను గమనిస్తే.. పోలీసులు ఆంక్షలు విధించడం.. నాయకులు ఉల్లంఘించడం కామనైపోయిందన్న విషయం తెలిసిందే.

**ఎవరీ కాకుమాను?**

వైసీపీ హయాంలో కాకుమాను రాజశేఖర్.. ఆంధ్రప్రదేశ్ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేశా రు. ఇటీవలి వరకు వైసీపీ రాష్ట్ర ప్రచార విభాగం అధ్యక్షుడిగా, పార్టీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిం చారు. ఈ నెల 22న విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద డీఎస్సీ పై వ్యతిరేకంగా చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నా రు. అనంతరం. . ఆయన గుండెపోటుతో మృతి చెందారు. పార్టీలో సీనియర్ నేతగానే కావడంతో.. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు నియోజకవర్గం అభ్యర్థిగా కూడా ఆయన పేరు పరిశీలనలో ఉందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

## వైసీపీ ట్రాప్ లో లోకేశ్...

**రాజమండ్రి, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ చుట్టూ జరుగుతున్న రాజకీయ పోరు తీవ్ర స్థాయికి చేరింది. ఈ అంశం వెనుక వైసీపీ రాజకీయ అస్త్రాలు, వ్యూహాలు ఉన్నాయనే విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ లక్ష్యంగా మరియు మిత్రపక్షాలైన టీడీపీ–బీజేపీ–జనసేన మధ్య సమతుల్యతను దెబ్బతీసే విధంగా ఈ వివాదాన్ని సజీవంగా ఉంచేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నారా లోకేశ్ లక్ష్యంగా వ్యూహంకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేసింది. అయితే, నియామకాలు పూర్తయిన తర్వాత ఈ ప్రక్రియలో, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా, పేపర్ లీకేజీ మరియు టెట్ అర్హతలలో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ ఆరోపిస్తోంది. గవర్నర్ కు కూడా ఫిర్యాదు చేశారు. ఎన్ని కేసులు పెట్టినా యుద్ధం ఆగదని జగన్ స్పష్టం చేయడంతో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎదుట టీడీపీని పలుచన చేయాలని భావిస్తున్నట్లుంది.. విద్యా శాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేశ్ ను నేరుగా టార్గెట్ చేయడం ద్వారా ఆయన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీయడం వైసీపీ ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది.ఈ వ్యవహారంపై లోకేష్ రాజీనామా చేయాలని, సీబీఐ దర్యాప్తు జరిపించాలని జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. బీజేపీ ఎదుట టీడీపీని పలుచన చేసే వ్యూహమా?రాజకీయ విశ్లేషకుల ప్రకారం, వైసీపీ ఈ అంశాన్ని ఇంత పెద్ద ఎత్తున లేవనెత్తడం వెనుక కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దల దృష్టిని ఆకర్షించే వ్యూహం కూడా ఉండవచ్చు. పరిపాలనా లోపాలను ఎత్తిచూపడంతో అవినీతి రహిత, పారదర్శక పాలన అందిస్తామని కేంద్రానికి హామీ టీడీపీ ఇచ్చింది. రాష్ట్రంలో మొదటి పెద్ద రిక్రూట్‌మెంట్‌లోనే అక్రమాలకు పాల్పడిందనే ఇంప్రెషన్‌ను బీజేపీ హైకమాండ్ ముందు ఉంచాలని వైసీపీ భావిస్తుండవచ్చు.అందుకే మెగా డీఎస్సీని వదలకుండా పట్టుకుని బీజేపీ దృష్టిలో లోకేశ్ ను పలుచన చేస్తే ఆ ప్రభావం కూటమిపై పడుతుందని వైసీపీ అంచనా వేస్తున్నట్లు అనిపిస్తుంది. రాష్ట్ర దర్యాప్తు సంస్థలపై నమ్మకం లేదని, కేవలం సీబీఐ విచారణ ద్వారానే నిజాలు బయటపడతాయని జగన్ పదే పదే ట్వీట్లు మరియు ప్రెస్ మీట్ల ద్వారా ఒత్తిడి పెంచుతున్నారు. దీని ద్వారా కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య, ముఖ్యంగా టీడీపీ–బీజేపీ బంధంలో ఒక రకమైన ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించవచ్చునేది విపక్షాల అంతర్గత అంచనాగా కనిపిస్తోంది. గత వైసీపీ హయాంలో సరైన ఉద్యోగ నోటిఫికేషన్లు రాలేదనే అసంతృప్తి నిరుద్యోగుల్లో ఉందనే విమర్శలను కౌంటర్ చేయడానికి ఈ అంశం ఉపయోగపడుతుందని వైసీపీ భావిస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయాల్లో ఒకటైన మెగా డీఎస్సీపై 'అక్రమాల మరక' వేయడం ద్వారా మైలేజ్ పొందాలని ప్రతిపక్షం భావిస్తోంది. నిరుద్యోగ యువతలో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్ని సడలించేలా ప్రచారం చేయడం కూడా ఇందులో భాగమే. వైసీపీ చేస్తున్న ఆరోపణలను అధికార టీడీపీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇదంతా కేవలం "దుష్ప్రచార వ్యూహం" అని కొట్టిపారేస్తోంది. మరి బీజేపీ దృష్టిలో టీడీపీని పలుచన చేయాలన్న వైసీపీ వ్యూహం ఎంత మేరకు పలుచన చేస్తుందన్నది చూడాలి.

## గ్రామకంఠం భూములపై సీఆర్డీఏ క్లారిటీ..

## మినహాయింపులకు కటాఫ్ తేదీ ఇదే

**విజయవాడ, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** ఏపీ రాజధాని అమరావతి పరిధిలోని గ్రామకంఠం మినహాయింపులపై సీఆర్డీఏ శనివారం స్పష్టత ఇచ్చింది. 08-12-2014ను కటాఫ్ తేదీగా నిర్ణయించి.. ఆ తేదీకి ముందే నిర్మాణాలు ఉన్న భూములు, చదరపు గజాల ప్రాతిపదికన రిజిస్ట్రేషన్లు చేసుకున్న ప్లాట్లను నిబంధనల ప్రకారం మినహాయింపునకు పరిశీలన చేసినట్లు తెలిపింది. గ్రామ నివాస ప్రాంతానికి దూరంగా ఉన్న ఖాళీ వ్యవసాయ భూములు, కటాఫ్ తర్వాత రిజిస్ట్రేషన్లు జరిగిన భూములకు మినహాయింపు వర్తించదని సీఆర్డీఏ తెలిపింది. ఇప్పటికే 6,473.72 ఎకరాలను ఎల్‌పీఎస్ నుంచి మినహాయించినట్లు సీఆర్డీఏ తెలిపింది. కమిటీకి వచ్చిన 685 దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు పేర్కొంది. రికార్డులు, శాటిలైట్ చిత్రాలు, రిజిస్ట్రేషన్ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. తాజా అప్లికేషన్లు, అభ్యంతరాలను జేసీ ఆధ్వర్యంలోని కమిటీ పరిశీలించి ఖరారు చేస్తుందని సీఆర్డీఏ ఓ ప్రకటనలో తెలిపింది. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం అన్ని ప్రయోజనాలు అందిస్తామని తెలిపింది. విజయవాడలో దశాబ్దాల నాటి ఇళ్ల పట్టాల సమస్యకు ఏపీ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించింది. పేదల సొంతింటి కలకు భరోసా కల్పించేందుకు రెడీ అయింది. విశాఖలో 28,445 కుటుంబాలకు పట్టాలిచ్చిన తరహాలో ఈనెల 30న విజయవాడలో మరో భారీ కార్యక్రమం చేపట్టనుంది. 24,057 కుటుంబాలకు రూ.9,800 కోట్ల విలువైన భూమిపై క్రమబద్ధీకరణ పట్టాలను సీఎం చంద్రబాబు అందించనున్నారు. ఎన్టీఆర్ హయాంలో ఇచ్చిన పట్టాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పేదల సొంతింటి కలను నెరవేర్చనున్నారు. ఇళ్ల పట్టాల పంపిణీతో ఒక్కో కుటుంబానికి సుమారు రూ.40 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు ప్రయోజనం చేకూరనుంది. తమ ఇళ్లకు శాశ్వత హక్కులు కల్పించాలని ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు కోరుతున్నారు. వారి కల సాకారం నేడు సాకారం కానుంది. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో ఇళ్ల పట్టాల పంపిణీ జరగనుంది. మొత్తం 15 మండలాల్లోని 617 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 29.86 లక్షల చదరపు గజాల స్థలాలపై లబ్ధిదారులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయనుంది.

# సచిన్‌తో పోలిక నాకొద్దు.. ఆయన ఒక లెజెండ్: కోహ్లీ

- వెస్టిండీస్‌పై సెంచరీతో చెలరేగిన విరాట్ కోహ్లీ
- క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రెండు రికార్డులు బద్దలు
- వన్డేల్లో అత్యంత వేగంగా 15వేల పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా కోహ్లీ ఘనత
- భారత్ గడ్డపై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కొత్త చరిత్ర
- సచిన్‌తో పోలికపై స్పందన.. అతడి స్థానం ఎప్పటికీ ప్రత్యేకం అన్న విరాట్



టీమిండియా స్టార్ బ్యాటర్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ తన పరుగుల దాహాన్ని కొనసాగిస్తున్నాడు. వెస్టిండీస్‌తో నిన్న తిరువనంతపురంలో జరిగిన మొదటి వన్డేలో అద్భుత శతకంతో చెలరేగిన కోహ్లీ, భారత జట్టుకు ఘన విజయాన్ని అందించడమే కాకుండా.. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రెండు ప్రధాన రికార్డులను బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ కేవలం 88 బంతుల్లోనే 139 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.ఈ ఇన్నింగ్స్‌లో భాగంగా కోహ్లీ వన్డే క్రికెట్‌లో 15,000 పరుగుల మైలురాయిని అందుకున్న రెండో బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఇంతకుముందు సచిన్ మాత్రమే ఈ ఘనత సాధించాడు. అయితే, కోహ్లీ కేవలం 303 ఇన్నింగ్స్‌లలోనే ఈ మార్కును చేరగా, సచిన్‌కు దీనికోసం 377 ఇన్నింగ్స్‌లు అవసరమయ్యాయి. అంటే.. సచిన్ కంటే 74 ఇన్నింగ్స్‌లు తక్కువ ఆడి ఈ రికార్డును కోహ్లీ సొంతం చేసుకోవడం విశేషం.ఇదే మ్యాచ్‌లో కోహ్లీ మరో అరుదైన రికార్డును కూడా అధిగమించాడు. భారత గడ్డపై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా సచిన్ (6,976) పేరిట ఉన్న రికార్డును కోహ్లీ బ్రేక్ చేశాడు. ఈ మ్యాచ్‌తో కోహ్లీ స్వదేశంలో 7,006 పరుగులు పూర్తి చేసి అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఇది కోహ్లీకి వన్డేల్లో 55వ సెంచరీ కాగా, లిస్ట్-ఏ క్రికెట్‌లో 60వ శతకం. ఈ క్రమంలో లిస్ట్-ఏ సెంచరీల విషయంలోనూ సచిన్ రికార్డును సమం చేశాడు.మ్యాచ్ అనంతరం తన రికార్డులు, సచిన్‌తో పోలికలపై కోహ్లీ వినమ్రంగా స్పందించాడు. “నాకు సచిన్ పాజీ ఎప్పటికీ సచిన్ పాజీనే. అతను తన కాలంలో ఆటలో విప్లవాత్మక మార్పులు తెచ్చాడు. అది సంఖ్యలు, పోలికలకు అతీతమైన విషయం. ప్రజలపై అతను చూపిన ప్రభావం ఎప్పటికీ నిలిచిపోతుంది” అని వ్యాఖ్యానించాడు.

# ఆసియా క్రీడలు: వర్షంతో మ్యాచ్ రద్దు.. నేరుగా సెమీస్‌కు టీమిండియా

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా క్రీడల్లో భారత్, ఆఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య జరగాల్సిన రెండో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానంలో ఉన్న టీమిండియా నేరుగా సెమీఫైనల్స్‌కు అర్హత సాధించింది. కరోగి స్పోర్ట్స్ పార్క్‌లో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో టాస్ కూడా వేయకుండానే మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు.ఉదయం 5:30 గంటలకు జరగాల్సిన పాకిస్థాన్-హాంకాంగ్ తొలి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కూడా ఇదే కారణంతో రద్దయింది. ఆ మ్యాచ్‌లోనూ అధిక ర్యాంకింగ్ ఆధారంగా పాకిస్థాన్ సెమీస్‌కు చేరుకుంది. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్ నంబర్ 1 స్థానంలో ఉండగా.. ఆఫ్ఘనిస్థాన్ 10వ స్థానంలో ఉంది. మరోవైపు పాకిస్థాన్ 6వ ర్యాంకులో, హాంకాంగ్ 24వ ర్యాంకులో కొనసాగుతున్నాయి. ఈ నిబంధనల ప్రకారమే భారత్, పాక్ జట్లు ముందంజ వేశాయి.సెమీఫైనల్లో శ్రీలంక, నేపాల్ మధ్య జరిగే మూడో క్వార్టర్ ఫైనల్ విజేతతో భారత్ తలపడుతుంది. మరో సెమీస్‌లో బంగ్లాదేశ్, మలేషియా మధ్య జరిగే నాలుగో క్వార్టర్ ఫైనల్ విజేతతో పాకిస్థాన్ పోటీ పడుతుంది. మిగిలిన క్వార్టర్ ఫైనల్స్ మంగళవారం, సెమీఫైనల్స్ గురువారం జరగనున్నాయి.



# భారత జట్టులో నో ఛాన్స్.. రెస్టాఫ్ ఇండియా కెప్టెన్ రిషబ్.. శ్రీనగర్ ఫ్లైట్ ఎక్కిన పంత్ మావా!

**హైదరాబాద్ పెన్ పవర్:** రాబోయే ఇరానీ కప్ 2026-27 కోసం రెస్టాఫ్ ఇండియా కెప్టెన్ రిషబ్ పంత్ ఈరోజు (సోమవారం, సెప్టెంబర్ 28) న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి శ్రీనగర్‌కు బయలుదేరారు. రంజీ ట్రోఫీ ఛాంపియన్స్ గా నిలిచిన జమ్ము అండ్ కశ్మీర్‌తో జరగనున్న ఐదు రోజుల ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లో రెస్టాఫ్ ఇండియా జట్టుకు పంత్ నాయకత్వం వహించనున్నారు. ఈ మ్యాచ్ అక్టోబర్ 1 (గురువారం) నుంచి ప్రారంభంకానుంది. భారత జట్టు త్వరలో ఆడబోయే న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్‌కు సన్నద్ధమవుతున్న తరుణంలో, ఈ ఐదు రోజుల మ్యాచ్ రిషబ్ పంత్‌కు రెడ్-బాల్ క్రికెట్‌లో తగినంత రిథమ్, మ్యాచ్ ప్రాక్టీస్‌ను అందించనుంది.



**జమ్ము అండ్ కశ్మీర్ తొలి ప్రదర్శన:**

ఈ ప్రతిష్టాత్మక దేశీయ ఫస్ట్-క్లాస్ టోర్నమెంట్‌లో జమ్ము అండ్ కశ్మీర్ జట్టు అడుగుపెట్టడం ఇదే మొదటిసారి కావడం విశేషం. కాగా తొలిసారి ఆడబోతున్న ఇరానీ కప్ 2026-27ని సొంతం చేసుకోవాలని జమ్ము టీమ్ ప్లాన్ చేస్తుండగా.. పంత్ తనదైన వ్యూహాలతో బరిలోకి దిగబోతున్నాడు. మరోవైపు, భారత క్రికెట్ నియంత్రణ మండలి ( సెప్టెంబర్ 16 నాడు 15 మంది సభ్యులతో కూడిన రెస్టాఫ్ ఇండియా జట్టును ప్రకటించింది. వెన్నునొప్పి గాయం నుంచి కోలుకుంటున్న ఆకాశ్ దీప్ ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు లోబడి జట్టులో చోటు దక్కించుకున్నారు.

**ఇరానీ కప్ 2026 మ్యాచ్ వివరాలు:**

మ్యాచ్: జమ్ము & కశ్మీర్ జం రెస్టాఫ్ ఇండియా, ఇరానీ కప్ 2026-27.

తేదీ: గురువారం, అక్టోబర్ 1 నుండి సోమవారం, అక్టోబర్ 5, 2026 వరకు.

వేదిక: శ్రీనగర్, జమ్ము & కశ్మీర్.

ఎడిషన్: 63వది.

రెస్టాఫ్ ఇండియా కెప్టెన్: రిషబ్ పంత్.

రెస్టాఫ్ ఇండియా వైస్ కెప్టెన్: సర్ఫరాజ్ ఖాన్.

జమ్ము & కశ్మీర్ కెప్టెన్: పరాస్ డోగ్రా.

**రెస్టాఫ్ ఇండియా జట్టు:**

రిషబ్ పంత్ (కెప్టెన్‌లి/వికెట్ కీపర్), సనత్ సాంగ్వాన్, శిఖర్ మోహన్, సుదీప్ ఘరామి, సర్ఫరాజ్ ఖాన్ (వైస్ కెప్టెన్), స్మరన్ రవిచంద్రన్, మానవ్ సుతార్, శరన్ష్ జైన్, ఆకాష్ దీప్‌లి, ముఖేష్ కుమార్, ముఖేష్ చౌదరి, ఆర్యన్ జుయల్ (ఔఖ), ఆర్యన్ పాండే, అనుకుల్ రాయ్, ఆయుష్ దోసెజా

# నెట్ వర్త్ లిస్ట్ లో లేకుంటే ఏంటి?.. మంచి మనసుతోనే..



రెబల్ స్టార్ ప్రభాస్ పేరు పెద్ద పెద్ద నెట్ వర్త్ లిస్టుల్లో కనిపించకపోవచ్చు. ఆయన సంపాదన ఎంత అనేది కూడా బయట ప్రపంచానికి పూర్తిగా తెలియకపోవచ్చు. కానీ మంచి పనులు చేసే విషయంలో మాత్రం ప్రభాస్ ఎప్పుడూ ముందే ఉంటారు. సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని అవసరంలో ఉన్నవారికి అందిస్తూ తన మంచి మనసును చాటుకుంటున్నారు.

సినిమాల పరంగా ప్రభాస్ రేంజ్ ఏంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాహుబలి తర్వాత ఆయన రేంజ్ పూర్తిగా మారిపోయింది. వరుసగా పాన్ ఇండియా సినిమాలు చేస్తూ దేశవ్యాప్తంగా భారీ మార్కెట్ ను సొంతం చేసుకున్నారు. ఒక్కో సినిమాకు వందల కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారనే వార్తలు కూడా చాలాకాలంగా వినిపిస్తున్నాయి.అయితే ఒక నటుడి రెమ్యూనరేషన్, నెట్ వర్త్ రెండూ ఒకటి కాదు. సినిమాల ద్వారా వచ్చిన డబ్బులో టాక్సులు, ఖర్చులు, పెట్టుబడులు, కుటుంబ బాధ్యతలు ఇలా ఎన్నో ఉంటాయి. అందుకే బయట కనిపించే లెక్కలతో ఒక స్టార్ అసలు సంపదను అంచనా వేయడం అంత ఈజీ కాదు. ప్రభాస్ విషయంలో మరో విషయం ఎక్కువగా కనిపిస్తుంది. ఆయన చేసే సేవా కార్యక్రమాలు. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు భారీ మొత్తాల్లో విరాళాలు అందించారు. తెలుగు రాష్ట్రాల్లో వరదల సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్స్ కు సాయం చేశారు.కేరళలో వయనాడ్ విపత్తు సమయంలో కూడా బాధితుల కోసం విరాళం ఇచ్చారు. కరోనా సమయంలోనూ ప్రభాస్ భారీ మొత్తంలో ఆర్థిక సాయం చేశారు. కేంద్రంతో పాటు తెలుగు రాష్ట్రాల సహాయ నిధులకు విరాళాలు అందించారు. ఆ సమయంలో సినిమా కార్మికులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కూడా అండగా నిలిచారు. కరోనా క్రైసిస్ ఛారిటీకి సాయం చేశారు.సినిమా రంగానికి మాత్రమే కాకుండా పర్సనల్ గా కూడా అవసరంలో ఉన్నవారికి ప్రభాస్ సాయం చేసిన సందర్భాలు ఉన్నాయి. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేసినట్లు పలు సందర్భాల్లో వార్తలు వచ్చాయి. పర్యావరణం విషయంలో కూడా ప్రభాస్ తన వంతు బాధ్యత తీసుకున్నారు. హైదరాబాద్ సమీపంలోని కాజిపల్లి అర్బన్ ఫారెస్ట్ ప్రాంతాన్ని దత్తత తీసుకుని దాని అభివృద్ధికి కోపరేట్ చేశారు. పచ్చదనం పెంచే కార్యక్రమాల్లోనూ భాగమయ్యారు.ప్రభాస్ చేసే ప్రతి సాయం పెద్దగా ప్రచారంలోకి రావాలని ఆయన కోరుకోరనే పేరుంది. కొన్ని సందర్భాల్లో ఆయన చేసిన సహాయం బయటకు వచ్చిన తర్వాతే అభిమానులకు విషయం తెలుస్తుంది. అందుకే ప్రభాస్ అభిమానులు ఆయనను స్క్రీన్ పై మాత్రమే కాదు.. నిజ జీవితంలో కూడా బాహుబలిగా చూస్తుంటారు. నెట్ వర్త్ లిస్టులో పేరు ఉందా లేదా అనేది పక్కన పెడితే.. సంపాదనలో కొంత భాగాన్ని అవసరంలో ఉన్నవారికి ఇవ్వడం, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం కూడా ఒక వ్యక్తి వాల్యూను చూపిస్తుంది. అందుకే నెట్ వర్త్ లిస్టుల్లో పేరు లేకపోయినా.. మంచి పనులతో మాత్రం ప్రభాస్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.





Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com